జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 12
వెల: రూ.3

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 13 సెప్టెంబర్ 2026 సంపుటి: 19 సంచిక: 170 RNI No : TELTEL/2008/24799



SURABHI DAYAKAR RAO COLLEGE OF PHARMACY
Rimmanaguda, Gajwel-Siddipet-502312
Approved by PCI, New Delhi, Affiliated to JNTU Hyderabad
(Sponsored by Surabhi Educational Society)
(Regd: 3819, Estd:1990)

IMMEDIATE REQUIREMENT FOR
Professors/Associate Professors/Assistant Professors in any Specialization in Pharmacy
Qualification, Experience and Scale: As per PCI norms
All interested candidates can report to the college on or before 18/09/2026 with your original certificates.
Candidates may also email resume to sdrpharmacy5h@gmail.com

Contact Nos: 8179054347, 9246918821, www.sdrcpedu.org



పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: చతుర్దశి - 10:34:59 వరకు నక్షత్రంమాఘ - 14:05:10 వరకు కరణంశకుని - 10:34:59 వరకు, చతుష్పాద - 21:43:34 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 19:17:38 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com





## 'ఢిల్లీ డిక్లరేషన్'కు
# ఆమోదముద్ర

భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ ఘన స్వాగతం పలికారు. 2020 గాల్వాన్ ఘర్షణల తర్వాత జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. భారత్ మండపానికి చేరుకున్న చైనా అధ్యక్షుడిని మోదీ ఆత్మీయంగా ఆహ్వానించి లోపలికి తీసుకెళ్లారు. ఈ ఇద్దరు అగ్ర నేతల కలయికతో సదస్సు ప్రాధాన్యత మరింత పెరిగింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మోదీ, జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగనుండటంతో ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి.ఆసియా ఖండంలో బలమైన శక్తులుగా ఉన్న రెండు దేశాలు వాణిజ్య సహకారం, సరిహద్దు శాంతి కోసం భవిష్యత్తులో కలసికట్టుగా సాగేందుకు ఈ భేటీ కీలక వేదిక కానుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

- బ్రిక్స్ దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం
- డిక్లరేషన్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ
- పహల్గామ్ దాడిని ఖండిస్తూ బ్రిక్స్ ప్రకటన
- ప్రధాని నరేంద్ర మోదీ దౌత్య విజయం
- భారత్ ఆకాంక్షలకు రష్యా, చైనా మద్దతు
- ఘనంగా ప్రారంభమైన బ్రిక్స్ సమావేశాలు
- పుతిన్, జిన్‌పింగ్ లకు మోదీ ఘన స్వాగతం

న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): భారత రాజధాని న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపం వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. సమావేశంలో న్యూ దిల్లీ డిక్లరేషన్ 2026 కు బ్రిక్స్ కూటమిలోని సభ్య దేశాలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపాయి. బ్రిక్స్ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన భారత్ కు ఇది అతిపెద్ద దౌత్య విజయం అని చెప్పొచ్చు. భారత్ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు కూటమిలోని ఏ దేశం కూడా అభ్యంతరం చెప్పకపోవడం విశేషం. ఇది ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. భౌగోళిక రాజకీయ అంశాలపై సభ్య దేశాల మధ్య భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఏకాభిప్రాయం లభించడం మిగతా 2లో..

## భారత్, చైనా కలిసి నడవాలి

- పరస్పరం సహకరించుకోవాలి
- చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ వెల్లడి
- నిర్మాణాత్మక చర్చలకు మేం సిద్ధం
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- భారత ప్రధాని మోదీ ద్వైపాక్షిక భేటీ
- సరిహద్దు వివాదంపై ఇరువురు చర్చ
- ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ పర్యటన



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దిల్లీకి వచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భారత మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఈ క్రమంలో సరిహద్దు వివాదం, వాణిజ్యం సహా పలు అంశాలపై ఇరువురు నేతలు ద్వైపాక్షిక చర్చలు జరిపారు. అనంతరం చైనా అధ్యక్షుడు మిగతా 2లో..

# ధరణితో దందా

- ధరణి పోర్టల్ తో వేలాది ఎకరాలు చెర
- నిషేధిత భూముల జాబితా కొత్తది కాదు
- భూములను కొల్లగొట్టకూడదనే చట్టం
- ధరణిలో 23 వేల ఎకరాల అక్రమాలు..
- భూభారతి ఆషామాషీగా తీసుకురాలేదు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి
- 22ఏపై అసెంబ్లీలో వాడీవేడీగా చర్చ
- ఈనెల 16కు శాసనసభ వాయిదా



ప్రజల భూములు, ఆస్తుల పరిరక్షణే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. శాసనసభలో 22ఏ నిషేధిత భూముల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూముల వ్యవహారంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత పాలకులు ధరణి పోర్టల్ ను అడ్డుపెట్టుకొని లక్షలాది ఎకరాల భూములను కొట్టేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు భూముల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యంగా 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. 22ఏకారణంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, భూముల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. తాజాగా అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గణాంకాలతో బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 22ఏ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని, భూముల విలువలు భారీగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందని విమర్శించారు. ఈ మిగతా 12లో..

## కోర్ అర్బన్ రీజియన్ 2026 బిల్లు

### హైదరాబాద్‌కు క్యూర్–2026 చట్టం

### ఇక బిల్లు ఆమోదమే తరువాయి

హైదరాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహా నగరంలో వేర్వేరు సంస్థలు, వ్యవస్థలతో అస్తవ్యస్తంగా మారిన పరిపాలనను చక్కదిద్దడమే లక్ష్యంగా క్యూర్(కోర్ అర్బన్ రీజియన్)–2026 బిల్లును ప్రభుత్వం శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టింది. ఒకే నగరం, ఒకే పరిపాలన, ఒకే చట్టం నినాదంతో ఈ బిల్లు రూపుదిద్దుకుంది. జీహెచ్‌ఎంసీ–1955 చట్టం స్థానంలో ప్రభుత్వం ఈ క్యూర్ బిల్లు–2026ను ప్రతిపాదించింది. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న జీహెచ్‌ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీలకు ఈ చట్టం వర్తిస్తుంది. ఇందులో ఐదు భాగాలు, 43 చాప్టర్లు, 319 సెక్షన్లు, 9 షెడ్యూళ్లు ఉన్నాయి. సీఎం ఛైర్మన్‌గా క్యూర్ పరిధికి అత్యున్నత పరిపాలన మండలి, కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి, మరో పది రకాల కమిటీలు ఈ చట్టంలో ఉంటాయి. జీహెచ్‌ఎంసీ చట్టంలో మాదిరి పరిపాలనలో నగర పాలక సంస్థనే పరిమితం చేయకుండా పోలీసు, హైడ్రా, జలమండలి వంటి ఇతర శాఖలను ఇందులో భాగస్వామ్యం చేసింది. అక్రమ నిర్మాణాల కట్టడికి మిగతా 2లో..

## బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా
# హైదరాబాద్

- హైదరాబాద్ వైభవాన్నికాపాడుతాం
- సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం
- మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాక్యలు
- శాసనసభలో క్యూర్–2026 బిల్లు..

హైదారాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లు–2026ను మంత్రి శ్రీధర్‌బాబు శాసన సభలో ప్రవేశపెట్టారు. హైదరాబాద్‌ను బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బిల్లు తెచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా క్యూర్ చట్టంలో మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. హైదరాబాద్‌ను మిగతా 2లో..



## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు
- ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ

హైదారాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణలో కొత్త పించన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. మిగతా 2లో..

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష

హైదారాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు మిగతా 2లో..




# సంపాదకీయం


## బ్రిక్స్‌కు సరికొత్త దిశ..

ప్రపంచ ఆర్థిక, రాజకీయ యవనికపై శరవేగంగా మారుతున్న సమీకరణల నడుమ భారత్ మరో చారిత్రక ఘట్టానికి ఆతిథ్యమిస్తోంది. ఢిల్లీ వేదికగా జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు విశ్వశాంతికి, ప్రపంచ మానవాళి సంక్షేమానికి సరికొత్త దిశను నిర్దేశిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న వేళ... ఆహారం, ఇంధనం, ఆరోగ్యం, విపత్తుల నిర్వహణ, కీలకమైన సరఫరా వ్యవస్థల పరిరక్షణే లక్ష్యంగా ఈ రెండు రోజుల సదస్సు సాగుతుంది. సవాళ్లతో కూడుకున్న ప్రపంచ పరిస్థితులలో ఒక బలమైన అనుసంధానకర్తగా తన నాయకత్వాన్ని చాటుకునేందుకు భారత్ ముందుకు సాగుతుంది. మరోవైపు ఈ ఏడాది బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం చారిత్రాత్మకమైనదని ప్రధాని మోదీ అభివర్ణించారు. బ్రిక్స్ ఏర్పడి 20 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో.. ఈ వేదిక ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెడుతోందన్నారు. 20 ఏళ్ల వయసు మానవ జీవితంలో పరిపక్వత, బాధ్యతలు పెరిగే దశకు సంకేతమని.. అదే విధంగా బ్రిక్స్ కూడా తన పరిణతి దశకు చేరుకుందని ప్రధాని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాల్లో ప్రపంచ వేదికపై బ్రిక్స్ ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలిపారు. ఎవరికీ వ్యతిరేకంగా కాకుండా.. అందరినీ కలుపుకొని ముందుకు సాగాలన్నదే బ్రిక్స్ విధానంగా ఉండాలని ఆయన అన్నారు. సభ్య దేశాల మధ్య ఐక్యత, ఏకాభిప్రాయాన్ని స్పష్టమైన ఫలితాలుగా మార్చాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. ఈ 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక ప్రసంగంతో ప్రారంభమైంది. బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను భారత్ నిర్వహిస్తున్న నేపథ్యంలో.. ప్రపంచ పాలనలో సంస్కరణలు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం, ఆర్థిక సంస్థల్లో మార్పులు వంటి అంశాలపై ప్రధాని మోదీ తన ప్రసంగంలో స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాబోయే 20 ఏళ్లకు బ్రిక్స్ ఒక కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భారత్ బ్రిక్స్ అధ్యక్షత ప్రజా కేంద్రిత, మానవతా ప్రథమ విధానం ఆధారంగా కొనసాగుతోందని ప్రధాని మోదీ చెప్పారు. సౌలభ్యం, ఆవిష్కరణ, సహకారం, స్థిరత్వం తమ ప్రాధాన్యతలని వెల్లడించారు. ప్రపంచ పాలనలో సంస్కరణలకు సంబంధించి సమగ్ర రోడ్‌మ్యాప్ రూపొందించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ రోడ్‌మ్యాప్‌కు ప్రాతినిధ్యం, స్పందన/జవాబుదారీతనం, నియమాల రూపకల్పన అనే మూడు అంశాలు ప్రాతిపదికగా ఉండాలని సూచించారు. ప్రపంచ వ్యవస్థలో అన్ని దేశాలకు సముచిత ప్రాతినిధ్యం ఉండాలని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలు మరింత సమగ్రంగా ఉండాలని ఆయన అన్నారు.ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సంస్కరణలను ఇకపై వాయిదా వేయకూడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ అంశంపై చర్చలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా నిర్దిష్ట కాలపరిమితి, స్పష్టమైన ఫలితాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పరిస్థితులు మారుతున్నప్పటికీ అంతర్జాతీయ సంస్థల్లో ప్రాతినిధ్య వ్యవస్థ మాత్రం మార్పులకు అనుగుణంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ వాస్తవాలకు అనుగుణంగా అంతర్జాతీయ సంస్థలను సంస్కరించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నడిపిస్తున్న దేశాలకు గ్లోబల్ ఎకనామిక్ గవర్నెన్స్‌లో తగిన పాత్ర లభించాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పదవులు, విధాన ప్రాధాన్యతలు నేటి ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ ఆర్థిక వృద్ధికి కీలకంగా ఉన్న దేశాలు.. ప్రపంచ ఆర్థిక పాలనను రూపొందించే ప్రక్రియలో కూడా తగిన స్థానం పొందాలని స్పష్టం చేశారు.రాబోయే 20 ఏళ్లకు కొత్త, ప్రతిష్టాత్మక అజెండాతో బ్రిక్స్ ముందుకు సాగాలని ప్రధానమంత్రి మోదీ ప్రతిపాదించారు. ప్రతి ఏడాది బ్రిక్స్ అధ్యక్ష పదవి మారుతున్నప్పటికీ.. దీనివల్ల సంస్థాగత కార్యక్రమాల వేగం తగ్గకూడదన్నారు. ఇందుకోసం 'కొనసాగింపు మరియు అమలు యంత్రాంగం' ఏర్పాటు చేయాలని భారత్ ప్రతిపాదిస్తోందని తెలిపారు. దీని కింద బ్రిక్స్ కార్యక్రమాలు, నిర్ణయాలు, ఫలితాలను ట్రోయికా ద్వారా పర్యవేక్షించవచ్చని సూచించారు. ప్రపంచ సంక్షోభాలను ఎదుర్కొనే విషయంలో గ్లోబల్ సౌత్ దేశాలు ముందువరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియల్లో మాత్రం వెనుకబడి ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ.. 'విశేషాధికారాల పిరమిడ్'ను 'భాగస్వామ్య వేదిక'గా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రతి దేశం గొంతు వినిపించేలా, ప్రతి సభ్యుడికి భాగస్వామ్యం ఉండేలా ప్రపంచ వ్యవస్థ మారాలని అన్నారు. అంతర్జాతీయ నిర్ణయాల్లో మానవాళి అభివృద్ధినే కేంద్రంగా ఉంచాలని ప్రధాని స్పష్టం చేశారు.మొత్తంగా.. బ్రిక్స్ 20 ఏళ్ల ప్రయాణాన్ని కొత్త దశగా అభివర్ణించిన ప్రధాని మోదీ.. రాబోయే రెండు దశాబ్దాలకు సంస్థను మరింత ప్రభావవంతమైన, సమగ్ర, ఫలితాల ఆధారిత వేదికగా మార్చేందుకు భారత్ తరఫున పలు కీలక ప్రతిపాదనలు చేశారు. ముఖ్యంగా సంస్కరణలు, గ్లోబల్ ఆర్థిక సంస్థల్లో మార్పులు, గ్లోబల్ సౌత్‌కు సముచిత ప్రాతినిధ్యం వంటి అంశాలపై మోదీ ప్రసంగం అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఏదేమైనా ఈసారి భారత్ లో జరిగే ఈ సదస్సుపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నేడు రెండవ రోజు జరిగే పరిణామాలపైనే ఎక్కువగా దృష్టి సారించ వచ్చునని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## కోర్ అర్బన్ రీజియన్ 2026 బిల్లు

మొదటిపేజీ తరువాయి..

జరిమానా, కూల్చివేత, సీజ్ చేయడం, సౌకర్యాల నిలిపివేత అనే నాలుగు రకాల చర్యలు ఇందులో ఉంటాయి. సెక్షన్ 94 ప్రకారం అనుమతిలేని భవన నిర్మాణాలు ఉంటే ఆస్తిపన్నుపై 100 శాతం నుంచి 300 శాతం జరిమానా పడుతుంది. భవనం వినియోగాన్ని మార్చినా ఫైన్ విధిస్తారు. అనుమతి లేని భవనాలకు జీహెచ్ఎంసీ కమిషనర్ నోటీసు ఇచ్చిన 15 రోజుల్లో చర్యలు ఉంటాయి. అనుమతిలేని భవనాన్ని యజమాని స్వయంగా కూల్చుకోవాల్సి ఉంటుంది. లేదంటే బల్దియా కూల్చి ఖర్చును ఆస్తిపన్నులో జమచేస్తుంది. ప్రజల భద్రత దృష్ట్యా మున్సిపల్ అధికారులు నోటీసు లేకుండానే భవనాన్ని సీజ్ చేసే అధికారం ఉంది. నివాసయోగ్యపత్రం లేకపోతే భవనానికి కరెంటు, తాగునీరు, మురుగునీటి కనెక్షన్లు మంజూరు చేయకూడదు. అక్రమ నిర్మాణాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, రిజిస్ట్రేషన్ల చట్టంలోని సెక్షన్ 22ఏ(1)(ఏ) కింద నిషేధిత జాబితాలో చేర్చాలని ముసాయిదా బిల్లు చెబుతోంది. ఆయా కేసుల్లో ప్రజలు బాధితులుగా మారితే జీహెచ్ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్ స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేస్తారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ నిర్ణయాలు, నోటీసులను 30 రోజుల్లో ప్రజలు సవాల్ చేయవచ్చు. ప్రభుత్వం క్యూర్ అప్పిలేట్ అథారిటీని కూడా ఏర్పాటు చేస్తుంది.



ఛైర్‌పర్సన్, ఇద్దరి నుంచి నలుగురు పూర్తిస్థాయి సభ్యులతో సివిల్ కోర్టు అధికారాలతో ఈ అథారిటీ విధులు నిర్వహిస్తుంది. సభ్యులను ప్రభుత్వం, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శితో కూడిన సెలక్షన్ కమిటీ నియమిస్తుంది. క్యూర్ పరిధిలోని 3 కార్పొరేషన్లకు ఒకే వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా పౌర సేవలను అందించాలని అన్నిరకాల పర్మిషన్లు, పన్ను, రుసుముల చెల్లింపునకు సదుపాయం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో ఇతర ప్రభుత్వ శాఖల రుసుముల చెల్లింపు సదుపాయాన్ని కూడా క్యూర్ ఆన్ లైన్ పోర్టల్‌లో చేర్చాలన్నది ప్రతిపాదన. హైదరాబాద్‌లోని అన్ని భవనాలకు ప్రాపర్టీ ఐడెంటిటీ కోడ్, అపార్ట్‌మెంట్ల విషయంలో ఫ్లాట్లకు సబ్ ఐడెంటిటీ కోడ్‌ను ఇవ్వాలన్నది బిల్లులోని ప్రతిపాదన. ఆయా గుర్తింపు సంఖ్యతో ప్రజలు తమ ఆస్తి వివరాలు, నీటి బిల్లు, దానికి సంబంధించిన పన్ను, కరెంటు బిల్లు, ఇతరత్రా ఛార్జీలను చెల్లించుకునే వెసులుబాటు కల్పిస్తారు. క్యూర్ బిల్లుపై ప్రభుత్వం ఈ ఏడాది జులై 4వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ప్రజల నుంచి అభ్యంతరాలు, అభిప్రాయాలు స్వీకరించింది. ఆన్‌లైన్‌లో 4,107, ఈ-మెయిల్‌కు 400 అభ్యంతరాలు వచ్చాయి. వాటిలో 2,465 ఫిర్యాదులు ఆస్తిపన్నును పెంచొద్దనే విషయంపైనే ఉన్నాయి. ఎంఐఎం పార్టీ నుంచి 18, బీజేపీ నుంచి ఐదు, ఎంపీ రఘునందన్‌రావు వ్యక్తిగతంగా ఆరు సూచనలు ఈ బిల్లులో చేశారు. వాటిల్లో కొన్ని సూచనలను పరిగణనలోకి తీసుకొని బిల్లులో అధికారులు మార్పులు చేశారు. క్యూర్ బిల్లు హైడ్రాకు చట్టపరమైన గుర్తింపుతోపాటు పలు అదనపు అధికారాలను కూడా కల్పిస్తోంది. సొంత పోలీస్ స్టేషన్ ఏర్పాటుతో కొన్ని నేరాలపై క్రిమినల్ కేసులను నమోదు చేసే అధికారం ఉంది. అగ్నిమాపక భద్రత చర్యలపై తనిఖీల నిర్వహణ, నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై తనిఖీలు, ఇతరత్రా అధికారాలు హైడ్రాకు ఉంటాయి.

## 'ఢిల్లీ డిక్లరేషన్'కు

# ఆమోదముద్ర

మొదటిపేజీ తరువాయి..

భారత్ కు అతిపెద్ద దౌత్య విజయంగా నిలుస్తుందని అన్నారు. అంతర్జాతీయ విధానాలు, ఆర్థిక సహకారం, శాంతిభద్రతలపై సభ్య దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ నిర్ణయం చాటిచెబుతోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదని




మోదీ స్పష్టం చేశారు. బ్రిక్స్ దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ ఏకాభిప్రాయంతో ముందుకు సాగాలని సూచించారు. మనం ఎవరికీ వ్యతిరేకం కాదు, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లేందుకే ప్రయత్నిస్తామని ప్రధాని తన ప్రసంగంలో నొక్కిచెప్పారు. అధికారాలు, విశేషాధికారాలు ఉన్న అగ్ర దేశాల వ్యవస్థను రాబోయే 20 ఏళ్లలో ఒక భాగస్వామ్య వేదికగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిక్స్ సభ్య దేశాల కోసం ఒక సురక్షితమైన డిజిటల్ రిపోజిటరీ (డేటాబేస్) సృష్టించగలమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. గ్లోబల్ సంస్కరణల దిశానిర్దేశం చేయడంలో బ్రిక్స్ కీలక పాత్ర పోషించాలన్నారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను, అంగీకరించిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి 'బ్రిక్స్ కంటిన్యూటీ, ఇంప్లిమెంటేషన్ మెకానిజం' ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. కష్టకాలంలో ఉన్న గ్లోబల్ సౌత్ దేశాలకు ఈ కూటమి ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆయన కోరారు. ఇక రెండు రోజుల పాటు జరిగే ఈ 18వ బ్రిక్స్ సమావేశంలో భారత్, రష్యా, చైనా, బ్రెజిల్, ఈజిప్ట్, ఇండోనేషియా, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా సహా మొత్తం 21 దేశాలు పాల్గొన్నాయి. అయితే విబేధాలు పక్కన పెట్టి మరీ ఇరాన్, యూఏఈ, సౌదీ అరేబియా దేశాలు న్యూ దిల్లీ డిక్లరేషన్ కు ఆమోదం తెలపడం కీలకంగా మారింది. న్యూ దిల్లీ డిక్లరేషన్ లోని కీలక విషయాలు చూస్తే.. ప్రపంచ వాణిజ్య సంస్థల నిబంధనలకు విరుద్ధంగా, వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఏకపక్ష సుంకాలు పెరగడంపై బ్రిక్స్ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇలాంటి ఏకపక్ష చర్యలను బ్రిక్స్ దేశాలు ఖండించాయి. అలాగే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యుద్ధాలు, ఘర్షణలను శాంతి యుతంగా, దౌత్య పరంగా మాత్రమే పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ కూటమి స్పష్టం చేసింది. అలాగే ప్రపంచంలో నెలకున్న సమస్యలపై వివిధ దేశాలు చూసే దృక్కోణాన్ని తాము స్వాగతిస్తున్నట్లు తెలిపాయి. దాంతోపాటు అంతర్జాతీయ సమస్యలపై శాంతి యుత చర్చలు, భాగస్వామ్యాన్ని నొక్కి చెప్పాయి. అలాగే గతేడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది క్రిమినల్ చర్య అని ఎప్పటికీ క్షమించరానిదాని తెలిపాయి. ఈ ఘోర ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరెందరో గాయపడినట్లు వివరించాయి. ఇలాంటి ఉగ్రవాద చర్యలను అసలు ఉపేక్షించేది లేదని బ్రిక్స్ కూటమి దేశాలు స్పష్టం చేశాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా ఎదుర్కొనేందుకు తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించాయి. వీటితోపాటు మారుతున్న, వర్తమాన ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తక్షణ సంస్కరణలు చేపట్టాలని బ్రిక్స్ దేశాలు డిమాండ్ చేశాయి. భారత్ నేతృత్వంలో ఈ బ్రిక్స్ సదస్సు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని తీర్మానించాయి. ఐరాస భద్రతా మండలిలో నిర్మాణాత్మక మార్పులు, ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా దేశాలకు భద్రతా మండలిలో మెరుగైన ప్రాతినిధ్యం దక్కాలని దిల్లీ డిక్లరేషన్ ఆకాంక్షించింది. ముఖ్యంగా భద్రతా మండలిలో భారత్, బ్రెజిల్ దేశాలకు మరింత పెద్ద పాత్ర దక్కాలన్న డిమాండ్‌కు శాశ్వత సభ్య దేశాలైన చైనా, రష్యాలు తమ మద్దతును పునరుద్ఘాటించాయి. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం దక్కాలని బ్రిక్స్ కూటమి డిమాండ్ చేసింది.వాణిజ్యపరంగా ఈ సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్యం డాలర్‌కు బదులుగా స్థానిక కరెన్సీలలోనే ఎక్కువగా జరగాలని, సరిహద్దు చెల్లింపుల కోసం ఆచరణాత్మక పరిష్కారాలను సులభతరం చేయాలని డిక్లరేషన్ పేర్కొంది. ప్రపంచ వాణిజ్య సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఏకపక్షంగా విధిస్తున్న సుంకాలు, బలవంతపు చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మరోవైపు ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ ప్రదర్శించాలని పిలుపునిచ్చింది. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ డిక్లరేషన్ తీవ్రంగా ఖండించింది. సరిహద్దు ఉగ్రవాదం, ఉగ్ర నిధులు అరికట్టాలని, ఉగ్రవాద నిర్మూలనలో ద్వంద్వ వైఖరి వీడాలని స్పష్టం చేసింది. అలాగే అణు కేంద్రాలపై జరుగుతున్న దాడులను, పెరుగుతున్న అణ్వాస్త్ర ప్రమాదాలను ఖండించింది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు అందాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తూ, గ్లోబల్ మిలిటరీ ఖర్చులు విపరీతంగా పెరిగిపోవడం పట్ల విచారం వ్యక్తం చేసింది. అలాగే అభివృద్ధి చెందుతున్న దేశాలకు శిలాజ ఇంధనాలు ఇంకా అవసరమేనని స్పష్టం చేస్తూనే, పర్యావరణ అనుకూల ఇంధనాల వైపు మారాలని డిక్లరేషన్ సూచించింది. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్ ఏర్పాటుకు బ్రిక్స్ దేశాలు తీర్మానించాయి. ఆర్థిక, సామాజిక వృద్ధిలో నిర్ణయాధికారులుగా మహిళల పాత్ర అత్యంత కీలకమని న్యూదిల్లీ డిక్లరేషన్ గుర్తించింది.

## బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా

# హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా చేయాలనే ఉద్దేశంతో మూసీ పునరుజ్జీవం చేపట్టామని తెలిపారు. బెంగుళూరు, ముంబై, దిల్లీ మాదిరిగా హైదరాబాద్ మహా నగరపాలిక సంస్థ చట్టంలో సెక్షన్లు తగ్గించే ప్రణాళిక చేస్తున్నామని వివరించారు. హైదరాబాద్ విస్తరణ పెద్ద ఎత్తున జరుగుతోందని, రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా మరింత సమర్థంగా పాలన కోసం క్యూర్ చట్టం తీసుకువచ్చినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. హైదరాబాద్ గత వైభవాన్ని కాపాడుకుంటూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సిద్ధం చేయాలని అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ రూపొందించుకుని ముందుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. లక్ష్య సాధనకు హైదరాబాద్ మరింత అధునాతనంగా అంతర్జాతీయ స్థాయికి చేరాలని అన్నారు. ప్రపంచ నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్ ఎదగాలన్నారు. పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించే స్థాయికి మనం ఎదగాలని పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ నినాదంతో రాష్ట్ర అభివృద్ధికి చర్యలున్నాయని గుర్తు చేశారు.క్యూర్' తెలంగాణ ఆర్థిక ప్రగతికి అత్యంత కీలక ప్రాంతమని, రాష్ట్ర విస్తీర్ణంలో చిన్నదైనా తెలంగాణ ఆర్థిక వ్యవస్థలో క్యూర్ పాత్ర పెద్దదని శ్రీధర్ బాబు వివరించారు. 2025-26లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, క్యూర్ పరిధిలో 10.7 శాతం వృద్ధి నమోదైనట్లు తెలిపారు. ఆర్థిక వ్యవస్థ సేవా రంగానికి సంబంధించి 68.6 శాతం వృద్ధి నమోదైందని అన్నారు. సేవా రంగం, పెట్టుబడులు, ఉపాధికి ప్రధాన కేంద్రంగా హైదరాబాద్ ఉందని అన్నారు. క్యూర్ పరిధి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలు ఆర్థిక ఉత్పత్తిలో తొలి 3 స్థానాల్లో ఉన్నాయన్నారు. క్యూర్ ప్రాంతంలో పరిపాలన వ్యవస్థను భవిష్యత్ అవసరాల మేరకు పునర్నిర్మించాలన్నారు. హైదరాబాద్‌లో రవాణా కోసం కాంప్రిహెన్సివ్ మొబిలిటీ ప్లాన్ చేశామని శ్రీధర్ బాబు తెలిపారు. రాబోయే 30 ఏళ్ల అవసరాల దృష్ట్యా క్యూర్ చట్టం పని చేస్తుందని అన్నారు. మూసీ పునరుజ్జీవం తొలి దశకు రూ.7,345.12 కోట్లతో అనుమతులు తీసుకున్నట్లు వివరించారు. 20 టీఎంసీల గోదావరి జలాలు తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జీహెచ్ఎంసీని ట్రై కార్పొరేషన్లుగా విభజించుకున్నామని, అన్ని సంస్థలు సమన్వయంతో పని చేసేలా చట్టబద్ధ వ్యవస్థగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఎం అధ్యక్షతన క్యూర్ అత్యున్నత పాలక మండలి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహానగరపాలిక చట్టంలో సెక్షన్లు తగ్గించే ప్రణాళిక చేస్తున్నామన్నారు. మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగం చేసే దిశగా యోచన చేస్తున్నట్లు చెప్పారు. చెట్ల పెంపకం, కాలుష్య నివారణకు వాడాలనే ప్రభుత్వ ఆలోచనలు ఉన్నాయని, హైదరాబాద్‌ను బ్లూ సిటీ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

## 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

### నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్..

హైదరాబాద్, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాత 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు. 544 ఖాళీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని అభ్యర్థులు గుర్తించాలని కమిషన్ సూచించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో గతంలో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగదని అభ్యర్థులు గమనించాలి. కొత్త నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అందులో పేర్కొనే పోస్టుల సంఖ్య, అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం వంటి వివరాలను అభ్యర్థులు తప్పనిసరిగా పరిశీలించాలి. కొత్త నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ తన వెబ్‌నోట్‌లో పేర్కొంది. దీంతో డిగ్రీ కాలేజీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కొత్త ప్రకటన కోసం వేచి చూడాల్సి ఉంటుంది.

## భారత్, చైనా కలిసి నడవాలి

మొదటిపేజీ తరువాయి..

షీ జిన్‌పింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో దీర్ఘకాలిక, వ్యూహాత్మక ఒప్పందాలు చేసుకుంటామని అన్నారు. అతిపెద్ద దేశాలుగా ఉన్న భారత్, చైనా కలిసి నడవాలని, అనేక విషయాల్లో పరస్పరం సహకరించుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే, ఆధునిక టెక్నాలజీ సాయంతో వేగంగా పురోగతి సాధించాలని అభిప్రాయపడ్డారు. ద్వైపాక్షిక సంబంధాల దీర్ఘకాలిక అభివృద్ధిని వ్యూహాత్మక కోణంలో ఇరుపక్షాలు దృష్టిలో ఉంచుకోవడంతోనే చైనా-భారత్ సంబంధాలు అభివృద్ధి చెందాయి. చైనా, భారత్‌లు భిన్నమైనవి. అయినప్పటికీ ఉమ్మడి అభివృద్ధిని సాధించడానికి ఇరు దేశాలు పరస్పరం మద్దతు ఇచ్చుకున్నాయి. సహాయం చేసుకున్నాయి. దిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు హాజరవడం, ప్రధాని మోదీని మరోసారి కలవడం నాకు చాలా ఆనందంగా ఉంది. భారత్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు విజయవంతమైనందుకు మోదీకి నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గత 12 ఏళ్లలో దిల్లీలో తాను పర్యటించడం ఇది రెండోసారని చైనా అధినేత షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. అదే సమయంలో భారత ప్రధాని మోదీని ఇప్పటివరకు 21 సార్లు కలిశానని గుర్తు చేసుకున్నారు. తత్ఫలితంగా తమ ఇద్దరి మధ్య అనేక ముఖ్యమైన ఏకాభిప్రాయాలు కుదిరాయని స్పష్టం చేశారు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలుగా, గ్లోబల్ సౌత్‌లో సభ్యులుగా ఇరు దేశాల ఉమ్మడి స్థానాన్ని ఈ సందర్భంగా షీ జిన్‌పింగ్ హైలైట్ చేశారు. మానవాళి ఉమ్మడి భవిష్యత్తు కోసం చైనా, భారత్‌లకు ముఖ్యమైన బాధ్యతలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. చైనా, భారత్‌లు ఒకరి సామర్థ్యాల నుంచి మరొకరు నేర్చుకుంటూ, ఉమ్మడి అభివృద్ధిని సాధించగలవని అన్నారు."భారత్, చైనాలు భిన్నమైన దేశాలు అయినప్పటికీ, ఉమ్మడి అభివృద్ధిని సాధించడానికి పరస్పరం మద్దతు



ఇచ్చుకున్నాయి. చైనా, భారత్ ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు. అలాగే గ్లోబల్ సౌత్‌లో కీలకమైనవి. మానవాళికి ఉమ్మడి భవిష్యత్తు కోసం ఈ రెండు దేశాలపై కీలకమైన బాధ్యతలు ఉన్నాయి. నాణ్యమైన సహకారాన్ని ఇరుదేశాలు కొనసాగించాలి. మరింత సమానత్వం, సమ్మిళితత్వం, స్వేచ్ఛాయుతమైన, ఆర్థికంగా ఏకీకృతమైన ప్రపంచం కోసం కృషి చేయాలి. తద్వారా ప్రపంచ శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి సానుకూల శక్తిని అందించాలి. ఇరు దేశాలు ఆధునిక టెక్నాలజీ సాయంతో వేగంగా పురోగతి సాధించాలి" అని షీ జిన్‌పింగ్ పేర్కొన్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో ద్వైపాక్షిక సమావేశం అనంతరం ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ సదస్సుకు అధ్యక్షత వహించిన భారత్‌కు చైనా అందించిన మద్దతు, సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. షీ జిన్‌పింగ్‌తో పలు అంశాలపై చర్చించానని వెల్లడించారు. నిర్మాణాత్మక చర్చలకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు. "మీకు (జిన్‌పింగ్‌ను ఉద్దేశించి) హృదయపూర్వక స్వాగతం పలకడం నాకు చాలా ఆనందంగా ఉంది. బ్రిక్స్ సదస్సులో మీరు చేసిన సానుకూల వ్యాఖ్యలకు ధన్యవాదాలు. బ్రిక్స్ సమిట్‌కు అధ్యక్షత వహించిన భారత్‌కు చైనా అందించిన మద్దతు, సహకారానికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు మనకు ద్వైపాక్షిక సహకారంపై చర్చించే అవకాశం లభించింది" అని మోదీ స్పష్టం చేశారు. చివరిసారిగా 2019లో భారత్‌లో పర్యటించిన షీ జిన్‌పింగ్, మళ్లీ ఏడేళ్ల తర్వాత ఇండియా టూర్‌కు వచ్చారు. అంతకుముందు 2016, 2014 జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. అయితే, 2020లో గల్వాన్ లోయ ఘర్షణలతో భారత్- చైనా మధ్య సంబంధాలు తీవ్రంగా క్షీణించాయి. దీంతో 2019 తర్వాత భారత పర్యటనకు జిన్‌పింగ్ రాలేదు. ఏడేళ్ల తర్వాత మళ్లీ బ్రిక్స్ సదస్సు కోసం ఇండియాకు వచ్చారు.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు. ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.



చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాంతంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## దసరాకు కొత్త పించన్ల పంపిణీ

మొదటిపేజీ తరువాయి..

వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పించన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పించన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికేట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కవకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఇక గీత, చేనేత, ఫైలిరియా, డయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే



అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పించన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పించన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త ఫించన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పించన్లను పంపిణీ చేయనున్నారు.

## శివాలయంలో భక్తిశ్రద్ధలతో ముగిసిన మహాభారత పారాయణం

**ఆలయ ఆవరణలో జమ్మి చెట్టు నాటిన ఆలయ అధ్యక్షులు ముత్యపు శివశంకర్**



**సిరికొండ, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** సిరికొండ కేంద్రంలోని స్థానిక శివాలయంలో శ్రావణ మాసం సందర్భంగా గత కొన్ని రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మహాభారత పారాయణ మహోత్సవం శనివారం ఘనంగా ముగిసింది. శ్రావణ మాస విశిష్టతను తెలుపుతూ భక్తుల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.

ఈ ముగింపు వేడుకల సందర్భంగా ఆలయ అధ్యక్షుడు ముత్యపు శివశంకర్ ఆలయ ప్రాంగణంలో పవిత్రమైన జమ్మి చెట్టును నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహాభారత కాలంలో పంచపాండవులు తమ అరణ్యవాసం, అజ్ఞాతవాస సమయంలో తమ ఆయుధాలను ఎవరికీ కనబడకుండా జమ్మి చెట్టు పైనే దాచి ఉంచారని గుర్తు చేశారు. ఎంతో పవిత్రమైన, విజయాలను ప్రసాదించే జమ్మి వృక్షాన్ని పారాయణ ముగింపు నాడు ఆలయంలో నాటడం చాలా సంతోషంగా ఉందన్నారు.?ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు సిరికొండ మండల కేంద్రానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

## మంచిర్యాల జిల్లా టీపీసీసీ ఎస్సీ సెల్ కమిటీ రద్దు



**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ అనుమతి లేకుండా విడుదల చేసిన మంచిర్యాల జిల్లా టీపీసీసీ ఎస్సీ సెల్ పూర్తి కమిటీని రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ ఎస్సీ సెల్ మంచిర్యాల జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 10వ తేదీన మంచిర్యాల జిల్లా టీపీసీసీ ఎస్సీ సెల్ డిపార్ట్‌మెంట్ పూర్తి కమిటీని ప్రెస్‌కు విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే సదరు జిల్లా కమిటీకి రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ నుంచి అనుమతి రానందున, ఆ కమిటీని పూర్తిస్థాయిలో రద్దు చేస్తున్నట్లు తెలిపారు .రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ నుంచి అనుమతి వచ్చిన అనంతరం మళ్లీ పూర్తి స్థాయి మంచిర్యాల జిల్లా ఎస్సీ సెల్ కమిటీని ప్రకటిస్తామని పైడిమల్ల నర్సింగ్ స్పష్టం చేశారు.

## పర్యావరణ హితంగా వినాయక చవితి పండుగ జరుపుకోవాలి

**సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్**



**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత నిస్తూ నిర్వహించాలని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ సూచించారు. భక్తి పేరుతో ప్రకృతికి నష్టం కలిగించడం వినాయకుడి ఆశయానికి విరుద్ధమని, ప్రకృతిని పరిరక్షించడమే నిజమైన పూజ అని అన్నారు. వినాయక చవితి మన దేశంలో, ముఖ్యంగా తెలంగాణలో ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పండుగ. విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడిని కొలుస్తూ నవరాత్రుల పాటు పూజలు, భజనలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం మన సంప్రదాయం. అయితే కాలక్రమేణా పండుగల నిర్వహణలో భక్తితో పాటు అనవసర ఆర్భాటం, ప్లాస్టిక్ వినియోగం, అధిక శబ్ద కాలుష్యం, పర్యావరణానికి హాని కలిగించే విగ్రహాల వినియోగం పెరుగుతున్నాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వినాయక చవితిని భక్తితో పాటు బాధ్యతగా జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వినాయకుడు ప్రకృతికి ప్రతీకగా భావించబడతాడని, పసుపు, మట్టి వంటి సహజ పదార్థాలతో గణపతిని తయారు చేసి పూజించే సంప్రదాయం మన పూర్వీకులదని తెలిపారు. నేడు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారైన భారీ విగ్రహాలు, రసాయన రంగులు పర్యావరణానికి నష్టం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. నీటిలో నిమజ్జనం చేసినప్పుడు అవి సులభంగా కరగకపోవడంతో చెరువులు, కుంటలు, నదులు కలుషితమవుతున్నాయని, జలచరాలకు కూడా ముప్పు ఏర్పడుతోందన్నారు. అందువల్ల "ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులు వద్దు -- మట్టి వినాయకులు ముద్దు" అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. పండుగల సమయంలో ప్లాస్టిక్ గ్లాసులు, బాటిళ్లు, కవర్లు, ఒక్కసారి మాత్రమే ఉపయోగించే వస్తువుల వినియోగం విపరీతంగా పెరుగుతోందని తెలిపారు. వినాయక మండపాల వద్ద భక్తులకు నీరు, ప్రసాదం అందించే సమయంలో ప్లాస్టిక్ గ్లాసులకు బదులుగా స్టీల్ గ్లాసులు ఉపయోగించడం ద్వారా పెద్ద మొత్తంలో వ్యర్థాలను తగ్గించవచ్చన్నారు. అదేవిధంగా పండుగల సందర్భంగా డీజేలు, అధిక శబ్దంతో కూడిన సంగీతం, బాణాసంచా వినియోగం పెరగడం వల్ల శబ్ద కాలుష్యం తీవ్రమవుతోందని పేర్కొన్నారు. వృద్ధులు, చిన్నపిల్లలు, విద్యార్థులు, అనారోగ్యంతో ఉన్నవారు, జంతువులు దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పండుగ ఆనందం ఇతరులకు ఇబ్బందిగా మారకూడదని, భక్తిని ప్రదర్శించడానికి అధిక శబ్దం అవసరం లేదన్నారు. డీజేలు, బాణాసంచా శబ్దాలను నివారించి, తక్కువ ధ్వనితో భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రశాంతమైన వాతావరణంలో పండుగను జరుపుకోవచ్చన్నారు. వినాయక నవరాత్రుల్లో అన్నదానం, ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి సంప్రదాయమని తెలిపారు. అయితే ప్లాస్టిక్ కోటెడ్ విస్తర్ల స్థానంలో మోదుగు ఆకులు, అరటి ఆకులు లేదా స్టీల్ ప్లేట్లు ఉపయోగించాలని సూచించారు. వీటివల్ల ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గడంతో పాటు స్టీల్ ప్లేట్లను పదేపదే ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్నదానం కార్యక్రమాల్లో నాణ్యత లేని పదార్థాలు ఉపయోగించడం, ఎక్కువసేపు నిల్వ ఉంచిన ఆహారాన్ని అందించడం, అపరిశుభ్రమైన ప్రదేశాల్లో వంట చేయడం వల్ల ఆహారం కలుషితమై భక్తులకు అనారోగ్యం కలిగే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల శుభ్రమైన ప్రదేశంలో తాజా ఆహారాన్ని తయారు చేసి, పరిశుభ్రమైన పాత్రల్లో భద్రపరిచి, సురక్షితంగా వడ్డించాలని సూచించారు. అన్నదానం పేరుతో కలుషిత ఆహారం అందించకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. పూజా సామగ్రిని తీసుకురావడానికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని కూడా తగ్గించాలని తెలిపారు. వాటి స్థానంలో స్టీల్ డబ్బాలు, వెదురు బుట్టలు, గుడ్డ సంచులను ఉపయోగించడం మంచిదన్నారు. ఒక పండుగను నిర్వహించేటప్పుడు ఎంత చెత్త ఉత్పత్తి అవుతోంది? దాన్ని ఎలా తగ్గించగలం? అనే ప్రశ్నను ప్రతి నిర్వాహకుడు, ప్రతి భక్తుడు వేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వాల బాధ్యత కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని ఆళవందార్ వేణు మాధవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా పండుగల సమయంలో మనం తీసుకునే చిన్న చిన్న నిర్ణయాలు సమాజంపై పెద్ద ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. ఒక వినాయక మండపం ప్లాస్టిక్‌ను తగ్గిస్తే మరొక మండపం దానిని అనుసరించవచ్చని, ఒక కాలనీ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠిస్తే మరొక కాలనీ కూడా అదే మార్గాన్ని అనుసరించవచ్చన్నారు. మంచి ఆచరణే నిజమైన ఆదర్శమన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ, ఇతరులకు ఇబ్బంది కలగకుండా, సంప్రదాయాలను గౌరవిస్తూ వినాయక చవితి పండుగను జరుపుకోవడం ద్వారానే మన సంస్కృతికి నిజమైన గౌరవం లభిస్తుందని సామాజిక విశ్లేషకులు ఆళవందార్ వేణు మాధవ్ తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ
# వినాయక మండపాలు ఏర్పాటు చేయాలి

**నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి: సీఐలు రవీందర్ నాయక్, దీపక్**

**బాసర, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** వినాయక మండపాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని ముథోల్ సీఐ రవీందర్ నాయక్, బాసర సీఐ దీపక్ సూచించారు. శనివారం ఎంకే కన్వెన్షన్ హాల్‌లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐలు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా మండపాల నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మండపాల నిర్వాహకులు పోలీసుల వెబ్‌సైట్ పోర్టల్‌లో మండపాల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు చేపట్టడంతో పాటు అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతులు తీసుకోవాలని సూచించారు.

నిమజ్జనం రోజున బ్రిడ్జి వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా పోలీసులు పటిష్ట బందో



బస్తు ఏర్పాటు చేస్తారని తెలిపారు. సర్పంచ్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సయ్యద్ అలీ, బాసర వీడీసీ అధ్యక్షుడు నూకం లింగరావ్, బీజేపీ మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్, ఆయా గ్రామాల సర్పంచులు విశ్వనాథ్ పటేల్, జగదీశ్, సతీష్, నరేష్, సురేష్, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన తోనే పల్లెల అభివృద్ధి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ఆకర్షణ పథకాలు నచ్చి కాంగ్రెస్‌లో చేరుతు న్నాం
- కాంగ్రెస్ పార్టీ లోపలువురు సర్పంచుల చేరిక - మరింత బలపడనున్న బ జార్ హత్నూర్ కాంగ్రెస్ పార్టీ
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎంపీ సోయం బాపురావు

**బజార్ హత్నూర్, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రజలకు చేరుతున్న సంక్షేమ పథకాలు, మారు మూల ప్రాంతాల్లో అభివృ ద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని బజార్ హత్నూర్ మండలం గిరిజాయి, భూతాయి కే, ధర్మపురి సర్పంచులు తెలియజేశారు.

గిరిజాయి సర్పంచ్ పెందూర్ అరవింద్, భూతాయి కే స ర్పంచ్ మడావి జైతు, ధర్మ పురి సర్పంచ్ ఆర్క యాద వరావు, సీనియర్ నాయకు లు కుమ్ర మారుతి మాజీ ఎంపీ సోయం బాపురావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వా రికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపురావు మాట్లా డుతూ గతంలో, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే బజార్ హత్నూ ర్ మండలంలోని గిరిజన గ్రా మాలు అన్నింటికీ రోడ్డు సౌ కర్యం, ఇందిరమ్మ ఇళ్ళు, పోడు భూములకు పట్టాలు అందాయని, 10 సంవత్స రాల బిఆర్ఎస్ పాలనలో



బజార్ హత్నూర్ మండలా నికి పాలకులు చేసిన అభి వృద్ధి శూన్యమని విమర్శిం చారు. కొంతమంది నాయ కులు బజార్ హత్నూర్ మం డలానికి ఎటువంటి అభి వృద్ధి చేయకపోయినా సోష ల్ మీడియాలో హడావుడి చేస్తున్నారని, ఎవరి క్షేత్ర స్థాయిపరిస్థితి ఏమిటో ఈ చేరికలే తెలుపుతున్నాయని అ న్నారు. మూడు గ్రామ పం చాయతీలలో సర్పంచులు కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల కాంగ్రెస్ పార్టీకి మరింత అద నపు బలం చేకూరుతుంద ని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో బజార్ హత్నూ ర్ మండలంలో కాంగ్రెస్ పా ర్టీ జెండా ఎగురవేస్తామని ఆ యన ఆశాభావం వ్యక్తం చే శారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మా జీ బోథ్ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ బొడ్డు గం గారెడ్డి, అందుర్ గ్రామ స ర్పంచ్ పెందూర్ పృథ్వీరాజ్, మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని
# అధికారికంగా నిర్వహించాలి

**– బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజుకుమార్**

**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజుకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఆధ్వర్యంలో మంచిర్యాల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజుకుమార్ మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం మాత్రం 13 నెలల పాటు నిజాం పాలనలోనే కొనసాగిందన్నారు. నిజాం భారతదేశంలో విలీనం కావడానికి నిరాకరించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. నిజాంకు మద్దతుగా ఖాసిం రజ్వీ రజాకార్ల పేరుతో ప్రైవేటు సైన్యాన్ని ఏర్పాటు చేసి, నిజాం పాలనకు వ్యతిరేకంగా మాట్లాడిన ప్రజలపై దోపిడీలు, హత్యలు, అత్యాచారాలకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేశారన్నారు. అప్పటి భారత ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో ఆపరేషన్ పోలోను చేపట్టి, సైనిక చర్య ద్వారా నిజాం పాలనకు ముగింపు పలికి



హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిందన్నారు. సెప్టెంబర్ 17 అనేది కేవలం ఒక తేదీ కాదని, తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే రోజని అన్నారు. ఎంతోమంది త్యాగాల ఫలితంగా తెలంగాణకు విమోచనం లభించిందని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతి ఏడాది తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అధికారికంగా నిర్వహించడం లేదని రాజుకుమార్ విమర్శించారు.

తెలంగాణకు పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించి, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అప్పటి తెలంగాణ ప్రజలు, మహిళలు, రైతులు సాగించిన పోరాట చరిత్రను ప్రపంచానికి తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్ బోట్ల సత్యం, జిల్లా మీడియా ఇన్‌చార్జి పల్లి రాకేష్, గర్మిళ్ల జోన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మేడికొండ శ్రీనివాస్, కర్రె లచ్చన్న, తూటి సరస్వతి, తరుణ్ సింగ్, రాకేష్ రైన్వా, పచ్చ వెంకటేశ్వర్లు, ఓం నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

## డీహెచ్‌ఎఫ్‌ఎల్ పెట్టుబడుల వ్యవహారంలో
# ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు

**జార్ఖండ్ హైకోర్టుకు సీఎంపీఎఫ్ అనుబంధ కౌంటర్ అఫిడవిట్**

**మంచిర్యాల, 12, అక్టోబర్ (ప్రజాజ్యోతి):** దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (డీహెచ్‌ఎఫ్‌ఎల్) పెట్టుబడుల వ్యవహారంలో ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, ఎలాంటి క్రిమినల్ చర్యలు ప్రారంభించలేదని కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (సీఎంపీఎఫ్) జార్ఖండ్ హైకోర్టుకు సమర్పించిన అనుబంధ కౌంటర్ అఫిడవిట్‌లో స్పష్టం చేసింది. జార్ఖండ్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్ (పీఐఎల్) నం.4486/2022 – కోల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా ప్రజా ప్రయోజన వ్యాజ్యంలో ప్రతివాదులు 2, 5 తరఫున ఈ అనుబంధ కౌంటర్ అఫిడవిట్ దాఖలైంది. ఈ ఏడాది ఆగస్టు 13న హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలులో భాగంగా సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్--×× పంకజ్ కుమార్ ఈ అఫిడవిట్‌ను సమర్పించారు. డీహెచ్‌ఎఫ్‌ఎల్ పెట్టుబడుల వ్యవహారంపై అంతర్గత విజిలెన్స్ విచారణతో పాటు ఎఫ్ఐఆర్ లేదా ఇతర క్రిమినల్ చర్యలు ప్రారంభించారా? అని హైకోర్టు ప్రశ్నించింది. దీనికి సమాధానంగా ఇప్పటివరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, ఎలాంటి క్రిమినల్ చర్యలు ప్రారంభించలేదని అఫిడవిట్‌లో తెలిపారు.




డీహెచ్‌ఎఫ్‌ఎల్ పెట్టుబడుల వ్యవహారంపై కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ విచారణ నిర్వహిస్తోందని తెలిపారు. ఈ విచారణకు నియమించబడిన అధికారి ప్రవీణ్ మహతో, ప్రిన్సిపల్ ఎకనామిక్ అడ్వైజర్, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) తన విచారణ నివేదికను ఇప్పటికే సమర్పించినట్లు అఫిడవిట్‌లో వెల్లడించారు. ఈ వ్యవహారంలో సీఎంపీఎఫ్ మాజీ కమిషనర్ ఎనిమేష్ భారతి పై 17.05.2024న మేజర్ పెనాల్టీ ఛార్జ్‌షీట్ జారీ చేసినట్లు పేర్కొన్నారు. కేంద్ర విజిలెన్స్ కమిషన్ 22.12.2023న ఇచ్చిన సలహా మేరకు విజిలెన్స్ విభాగం ఆయనపై మేజర్ పెనాల్టీకి సంబంధించిన శాఖాపరమైన చర్యలను ప్రారంభించినట్లు తెలిపారు. క్రిమినల్ చర్యలకు సంబంధించి సంబంధిత అధికారిపై ప్రాసిక్యూషన్ లేదా ఇతర క్రిమినల్ చర్యలు తీసుకోవాలా? వద్దా? అనే నిర్ణయం సంబంధిత పరిపాలనా మంత్రిత్వ శాఖ పరిధిలోని విచక్షణాధికారానికి సంబంధించినదని ప్రతివాదులు కోర్టుకు తెలిపారు. డీహెచ్‌ఎఫ్‌ఎల్ పెట్టుబడుల వల్ల ఏర్పడిన నష్టాన్ని ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్సీ కోడ్ (ఐబీసీ) కింద జరిగిన రిజల్యూషన్ ప్రక్రియలో ఏర్పడిన వ్యాపారపరమైన నష్టంగా అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న అంశాలను పరిశీలించిన మేరకు ప్రస్తుతం ఎలాంటి క్రిమినల్ కుట్ర లేదా నమ్మకద్రోహం జరిగినట్లు ఆధారాలు కనిపించడం లేదని ప్రతివాదులు పేర్కొన్నారు. అందువల్ల ఈ దశలో సీబీఐ ద్వారా ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం లేదని తమ వాదనను కోర్టు ముందు ఉంచారు. ఇదిలా ఉండగా, జరిగిన నష్టాన్ని తిరిగి రాబట్టేందుకు సంబంధిత పరిపాలనా మంత్రిత్వ శాఖ నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్ఏటీ)లో అప్పీల్ దాఖలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆలస్యాన్ని క్షమించాలంటూ దాఖలు చేసే దరఖాస్తుతో పాటు అప్పీల్ దాఖలు చేసే అంశంపైనా పరిశీలన జరుగుతోందని వివరించారు.

## బీజేపీ మండల అధ్యక్షుడిని పరామర్శించిన బలరాం జాధవ్



**నేరడిగొండ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుప్టి గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు ఆకుల రాజశేఖర్ ఇటీవల హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రిలో మోకాలి శస్త్రచికిత్స చేయించుకుని స్వగ్రామానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాధవ్ శనివారం ఆయన నివాసానికి వెళ్ళి ఆత్మీయంగా పరామర్శించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, అందిస్తున్న వైద్య సేవలను బలరాం జాధవ్ అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స విజయవంతమైనందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, వైద్యుల సలహాలు పాటిస్తూ తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, తిరిగి ప్రజా సేవలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## సిరికొండలో 'ఆదివాసీ మార్చ్' పోస్టర్ల ఆవిష్కరణ



**సిరికొండ, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 16న ఉట్నూరు ఐటీడీఏ వద్ద తలపెట్టిన 'ఆదివాసీ మార్చ్'ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సిరికొండ మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... ఆదివాసీల సమస్యల పరిష్కారానికై నిర్వహించే ఈ మార్చ్‌కి గిరిజనులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ దత్తాత్రేయ, ఉప సర్పంచ్ తోకల రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంచం లక్ష్మణ్, మైనార్టీ కమిటీ అధ్యక్షుడు ఎస్.కే. రంజాన్ మరియు మండల గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా మంచిర్యాల ఎమ్మెల్యే సాగర్‌రావు



**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్‌కు చెందిన ఎం. శివ నారాయణ కుటుంబానికి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్‌రావు అండగా నిలిచారు. శివ నారాయణ చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కింద 2 లక్షల 50 వేల విలువైన ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


## నిరుపేద కుటుంబానికి అండగా -మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న



**మంచిర్యాల, 12, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంచిర్యాల నియోజకవర్గం పరిధిలోని మియాపూర్‌కు చెందిన యు. సూర్య కుటుంబానికి మంచిర్యాల ఎమ్మెల్యే సాగరన్న అండగా నిలిచారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి చికిత్స నిమిత్తం మంజూరైన రూ.2 లక్షల విలువైన ఎల్ఓసీని వారి కుటుంబ సభ్యులకు మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్‌రావు అందజేశారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వెల్టూరులో టీజీపీఎస్‌కు గ్రీన్‌సిగ్నల్!

- రూ.11.75 కోట్ల నిధులు మంజూరు.. జీవో నెం.164 జారీ
- ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక చొరవకు ఫలితం



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి): పెద్దమందడి మండలం వెల్టూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీజీపీఎస్) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు జీవో నెం.164 ద్వారా రూ.11.75 కోట్ల నిధులను మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో టీజీపీఎస్ ఏర్పాటు కీలక ముందడుగుగా నిలవనుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. టీజీపీఎస్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవతో కృషి చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ డా. మల్లు రవికి కృతజ్ఞతలు తెలిపారు. వెల్టూరులో పాఠశాల ఏర్పాటు ద్వారా పరిసర గ్రామాల విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు.

# యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

- ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు
- 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి: అదనపు కలెక్టర్ వినోద్‌కుమార్

వనపర్తి, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి): 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్‌కుమార్ సూచించారు. శనివారం గోపాల్‌పేట మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్ల నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.





పోలింగ్ కేంద్రాలకు వచ్చే అర్హులైన పౌరులకు అవసరమైన సమాచారం అందించాలని, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, వివరాల మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనల ప్రకారం చేపట్టాలని బీఎల్‌వోలకు సూచించారు. ముఖ్యంగా యువత ఓటరుగా నమోదు అయ్యేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫారం–6, ఓటరు జాబితాలో వివరాల సవరణలకు ఫారం–8 ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. మరణించిన వ్యక్తుల పేర్లు, శాశ్వతంగా చిరునామా మార్చుకున్న ఓటర్ల వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకంగా తొలగించాలని సూచించారు. తహసీల్దార్ తిలక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆశీస్సులతో 19వ వార్డులో బోరు ఏర్పాటు

ఆలంపూర్ సెప్టెంబర్.12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) ఏఐసీసీ కార్యదర్శి చత్తీస్గడ్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆశీస్సులతో 19వ వార్డులో బోరు ఏర్పాటు అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, 19వ వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావల్లి ఆచారి ఆదేశాల మేరకు అయిజ మున్సిపాలిటీ 19వ వార్డులో ప్రజల అవసరాల కోసం నూతనంగా బోరు ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా<ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి



చేస్తున్న సంపత్ కుమార్ నాయకత్వానికి, మాస్టర్ షేక్షావల్లి ఆచారి చొరవకు 19వ వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ప్రజల కోసం ప్రజల సమస్యల పరిష్కారం కోసం – కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు డాన్ వీరన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాంబశివుడు , మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ చాలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో పొరపాట్లకు తావివ్వొద్దు

- జడ్చర్లలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రచార దినోత్సవాల పరిశీలన
- అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదయ్యేలా చర్యలు

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి బ్యూరో ): ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, 75–జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి జె.ఎల్.బి. హరిప్రియ అధికారులను ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ–2026లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమాలను శనివారం జడ్చర్ల మండలంలోని గంగాపూర్, గొల్లపల్లి గ్రామాల్లో ఆమె పరిశీలించారు. గంగాపూర్‌లోని 208, 209, 210, 211 పోలింగ్



కేంద్రాలతో పాటు గొల్లపల్లిలోని 121, 122, 123 పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నోటీసుల విచారణలు, ఓటర్ల వివరాల్లో వ్యత్యాసాలు, అనుసంధానం కాని ఓట్లకు సంబంధించిన పత్రాలు, రికార్డులను ఆమె పరిశీలించారు. ఆయా అంశాల పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రత్యేక ప్రచార దినోత్సవ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలోని ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరుకు సంబంధించిన సమాచారం సక్రమంగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో తప్పులు చోటుచేసుకోకుండా క్షేత్రస్థాయిలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు, అభ్యంతరాలు, సవరణలను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కును కాపాడే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల తహశీల్దార్, సహాయ ఓటరు నమోదు అధికారి నర్సింగరావు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో పంటలు ఎండిపోతున్నాయ్!

- కోతలు ఆపండి.. పంటలు కాపాడండి!
- నాచహల్లి సబ్‌స్టేషన్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల ధర్నా.. రోడ్డుపై బైఠాయించి నిరసన

వనపర్తి, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి): అప్రకటిత విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆరోపిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి మండలం





నాచహల్లి, కృష్ణగిరి, పెద్దగూడెం తండా, సవాయిగూడెం గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఆందోళనకు దిగారు. నాచహల్లి సబ్‌స్టేషన్ సమీపంలోని వనపర్తి–పెబ్బేరు ప్రధాన రహదారిపై బైఠాయించి విద్యుత్ శాఖకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ ఏఈ చంద్రశేఖర్ అక్కడికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అయితే డీఈని అక్కడికి రప్పించి మాట్లాడించాలని రైతులు పట్టుబట్టడంతో ఏఈ ఫోన్‌లో డీఈతో రైతులకు మాట్లాడించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం రైతులకు 13 గంటల పాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు చెబుతోందని, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్రకటిత కోతలతో పంటలకు సాగునీరు అందక నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏఈతో కలిసి లాగ్‌బుక్‌ను పరిశీలించిన రైతులు.. వాస్తవంగా సరఫరా చేసిన సమయం కంటే ఎక్కువగా విద్యుత్ ఇచ్చినట్లు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. 'కేసీఆర్ ప్రభుత్వం పోయినప్పుడే కరెంటు కూడా పోయిందా?' అంటూ రైతులు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేసినందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోకుండా వెంటనే అప్రకటిత కోతలను నిలిపివేసి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆందోళనలో మండల పార్టీ అధ్యక్షుడు కే. మాణిక్యం, సింగిల్‌విండో అధ్యక్షుడు రఘువరన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ ధర్మానాయక్, మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ దేగ మహేష్‌రెడ్డి, నాయకులు రవి ప్రకాష్‌రెడ్డి, నారాయణ నాయక్, శంకర్ నాయక్, టీకే నాయక్, సర్పంచ్ పద్మ వెంకటయ్య, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, మహేష్, అంజి, రూప్ల నాయక్, గోవిందు నాయక్, శివ, ఆనంద్, తులసి రామకృష్ణ, శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే.. రాజమార్గం!

- వనపర్తిలో 6,617 కేసులకు పరిష్కారం
- సత్వర న్యాయమే లోక్ అదాలత్ లక్ష్యం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు

వనపర్తి, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి): రాజీ మార్గం ద్వారా కేసులను సత్వరమే పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాకరాజు శ్రీనివాసరావు అని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం,
ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షా






లకు త్వరితగతిన న్యాయం లభిస్తుందన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు.
అన్నారు. శనివారం వనపర్తి జిల్లా ప్రధాన న్యాయస్థానం ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో పరిష్కరించారు.
ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ "రాజీ మార్గమే రాజమార్గం"
6,617 కేసులకు పరిష్కారం వనపర్తిలో నిర్వహించిన 3వ జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 6,617 కేసులు రాజీ అయ్యాయి. వీటిలో 1,639 క్రిమినల్, 19 సివిల్, 4,959 ప్రీ–లిటిగేషన్ కేసులు ఉన్నాయి. పరస్పర అంగీకారంతో కేసుల పరిష్కారం వల్ల కోర్టుల్లో పెండింగ్ కేసుల భారం తగ్గడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం అందుతుందని న్యాయమూర్తి తెలిపారు. కార్యక్రమంలో పోక్సో కోర్టు న్యాయమూర్తి, అదనపు జిల్లా జడ్జి కె. లావణ్య బాలరెడ్డి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి. కలర్చన, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె. కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దీపా కాసరగడ్డ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ బండ తిరుమలయ్యస్వామి ఆలయ సంప్రోక్షణ పూజ

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని ఖానాపురం రోడ్డు తిరుమలయ్య చెరువు సమీపంలో కొలువైన అతి పురాతనమైన ప్రత్యేక అభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించి స్వామివారికి మహా మంగళారతి ఇవ్వడం జరిగింది. మక్తల్ పట్టణ కేంద్రంలో ఎంతో విశిష్టతగల పురాతనమైన ఆలయం ఉందని, ఇక్కడ విశిష్టతను భక్తులకు వివరించారు. మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు,మాజీ ఉపసర్పంచ్ వాకిటి రాధాశేషగిరి దంపతులు,కౌన్సిలర్లు పి.కె





సంతాన,వివాహ కారకుడైన భక్తుల కొంగుబంగారంగా పేరొందిన స్వయంభూ శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో దాతల సహకారంతో పునర్నిర్మాణం జరిగిన శుభవేళ శ్రీ బండ తిరుమలయ్య దివ్య క్షేత్రంలో వేద పండితులు,విద్వాన్ కె.రాఘవేంద్ర చార్యులు ఆధ్వర్యంలో బ్రాహ్మణులు కౌశిక్,ఆనంద్ లచే సంప్రోక్షణ పూజ,హోమం స్వామివారికి ఉన్న పంట పొలాల రైతులకు ఈ ప్రాంత ప్రజలకు తప్ప తెలియని ఆలయం దాతల సహకారంతో తిరిగి మళ్ళీ వెలుగులోకి రావడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయ సంప్రోక్షణ సందర్భంగా స్వామివారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అర్చకులు రాఘవేంద్ర చారి ఆలయ నరసింహ,కోళ్ల సంధ్య వెంకటేష్ దంపతులు, మక్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీ బండ తిరుమలయ్య స్వామి ఆలయ సంప్రోక్షణ పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# ప్రేమ పెళ్లి చేసుకుంటే ఇల్లు కూల్చేస్తారా..?

రేపల్లె ఘటనపై పూడూరు అంబేద్కర్ యువజన సంఘం మండిపాటు

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12: కులాంతర వివాహం చేసుకున్న యువకుడి ఇంటిని కూల్చివేసిన ఘటనపై పూడూరు గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు,గ్రామ పెద్దలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారంవారు జోగులాంబ గద్వాల జిల్లా రేపల్లె గ్రామానికి వెళ్లి ఘటనాస్థలాన్ని పరిశీలించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇద్దరు మేజర్లు ఇష్టపడి వివాహం చేసుకోవడం నేరమా..? అందుకు ఒక కుటుంబం నిర్మించుకున్న ఇంటిని కూల్చివేయడం ఏ న్యాయం?"అని ప్రశ్నించారు.కులాంతర వివాహాల విషయంలో సమాజంలో ఇంకా కొనసాగుతున్న వివక్షపై వారు తీవ్ర విమర్శలు చేశారు.దేశంలో ఎన్నో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి.పెద్ద కులాలకు చెందిన వారు ఇలాంటి విషయాల్లో ఆలోచించి కుటుంబాలను కాపాడుకుంటున్నారు. కానీ పేద,బలహీన వర్గాల కుటుంబాల్లో మాత్రం ఆవేశపూరిత నిర్ణయాలతో జీవితాలను నాశనం చేసుకోవడం బాధాకరం"అని వారు అన్నారు.కులం,ఆర్థిక స్థితి పేరుతో మనుషుల మధ్య వివక్ష చూపడం సమాజ అభివృద్ధికి ప్రమాదకరమని పేర్కొన్నారు.ఒక యువకుడు,యువతి తమ జీవిత భాగస్వామిని ఎంచుకున్నందుకు వారి కుటుంబంపై దాడులు చేయడం ఇంటిని ధ్వంసం చేయడం వంటి చర్యలను సమాజం తీవ్రంగా ఖండించాలని అన్నారు.ఘటనపై అధికారులు వెంటనే స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని,ఇంటి కూల్చివేతకు బాధ్యులెవరో పూర్తిస్థాయిలో విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి రక్షణ కల్పించడంతో పాటు, వారి ఇంటిని పునర్నిర్మించి న్యాయం చేయాలని కోరారు. "కులం కంటే మనిషి జీవితం ముఖ్యం. ఆవేశం కంటే ఆలోచనే ముఖ్యం.ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఆర్డీవో అధికారులు,ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాలు చొరవ తీసుకోవాలి అని పూడూరు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు, గ్రామ





పెద్దలు తెలిపారు.

# కులాంతర వివాహానికి ప్రతీకారమా? దళితుడి ఇల్లు నేలమట్టం"

-జిల్లా కలెక్టర్,ఎస్పీ, ఆర్డిఓ,ఎమ్మార్వో ఈ సంఘటనపై ఎందుకు విచారణ చేయలేకపోతున్నారు
-దళితులంటే ఎందుకు అంత చిన్న చూపు

–తక్షణమే జిల్లా కలెక్టర్ ఎస్పీ ఆర్డీవో ఎంఆర్ఓ గ్రామాన్ని సందర్శించి తగిన ఆధారాలు సేకరించి ఈ సంఘటనపై జరిగిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు డిమాండ్

గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12: దళితుల ఇల్లు కూల్చివేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి. డి బి ఎఫ్,హెచ్ఆర్ఎఫ్,ఏ ఎస్ ఏ,నిజ నిర్ధారణ బృందం డిమాండ్. గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామానికి చెందిన దళితుడైన రంగముని ఇంటికి కూల్చివేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ మానవ హక్కుల వేదిక అంబేద్కర్





విద్యార్థి సంఘం నిజ నిర్ధారణ బృందం డిమాండ్ చేసింది.శని వారం నాడు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ ఆధ్వర్యంలో మానవ హక్కుల వేదిక కార్యకర్త సంజీవ్, అంబేద్కర్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి,హైకోర్టు న్యాయవాది ఎద్దు దివాకర్,సామాజిక కార్యకర్త భాస్కర్ లతో కలిసి రేపల్లె గ్రామాన్ని సందర్శించి దళితుల కూల్చివేత ను పరిశీలించారు.బాధిత కుటుంబంతో గ్రామస్తులతో మాట్లాడి సంఘటన సంబంధించిన వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ, దళిత యువకుడైన రంగముని ఇదే గ్రామానికి చెందిన బోయ కులానికి చెందిన మహేశ్వరి ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు.హైదరాబాదులో పోలీసులను కలిసి తాము పెళ్లి చేసుకొన్నామని రక్షణ కల్పించాలని కోరారు. ఇరు కుటుంబాలను పోలీసులు పిలిసి కౌన్సిలింగ్ ఇచ్చారు. మేజర్ అయిన మహేశ్వరి తాను ప్రేమించి కులాంతర్యం తీసుకున్న రంగమునితోజీవిస్తానని తేల్చి చెప్పింది.దీంతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు దళితుడైన రంగముని ఇంటిని గడ్డపారలు,ట్రాక్టర్ తదితర వస్తువులతో , వాహనాలు తో కూల్చి వేశారు.కాయకష్టం చేసి దళితులు కట్టుకున్న ఇల్లును నేలమట్టం చేశారు.ఈ ఘటనలో పాల్గొన్ననిందితులందరినీ తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం ఇల్లు కూల్చివేసిన వేసిన నిందితుల నుండి నష్టపరిహారాన్ని జరిమాన రూపంలో వసూలు చేసి తిరిగి దళితుల ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం నిందితులను గ్రామానికి దూరంగా ఉంచాలని డిమాండ్ చేశారు. సంఘటన కేవలం బోయలు చేసింది మాత్రమే కాదని దీని వెనుక ఆధిపత్య రెడ్డి వర్గం,సర్పంచ్ ప్రోత్సహించినట్లు వివరించారు.వారిని సైతం గుర్తించి చర్యలు తీసుకోవాలని వెంటనే జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ గ్రామాన్ని సందర్శించాలని డిమాండ్ చేశారు.

# సామాజిక న్యాయ తెలంగాణే లక్ష్యం

- గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో
- టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన టి.ఆర్.ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత

ఆలంపూర్ సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలానికి చెందిన ఏబీవీపీ ముఖ్య నాయకులు తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో అయిజకు చెందిన ఏబీవీపీ ముఖ్య నాయకులు వెంకటేష్, అభినయ్, జశ్వంత్, వేణుగౌడ్, వినయ్ కుమార్, శేఖర్ తదితరులు టి.ఆర్.ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత సమక్షంలో తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా టి.ఆర్.ఎస్ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ. తెలంగాణలో సామాజిక న్యాయం సాధించడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల కోసం పనిచేయాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని కోరారు.గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొంగళ్ల రంజిత్



కుమార్ మాట్లాడుతూ. యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి రావడం శుభపరిణామమన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ పార్టీని నియోజకవర్గంలో మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల నియోజకవర్గ సీనియర్ నాయకులు బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగురాలిపై దాడి వ్యక్తులపై 2016 చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి : బాలీశ్వర్

<

వంగూర్ సెప్టెంబర్12 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలం పరిధిలోని సర్వా రెడ్డి పల్లి ( కిష్టంపల్లి) గ్రామంలో వికలాంగురాలు అక్కి శ్యామల ( 35) మీద దాడి చేసిన వ్యక్తులపై వికలాంగుల రక్షణ చట్టం 2016 ప్రకారం కేసు నమోదు చేయాలని ఎన్.పి.ఆర్.డి. వికలాంగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పులిజాల బాలీశ్వర్ శనివారం డిమాండ్ చేశారు. 2016 వికలాంగుల రక్షణ చట్టం ప్రకారం కాకుండా సాధారణ సెక్షన్లతో కేసులు నమోదు చేయటానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తమకు సమాచారం ఉందని అన్నారు. ఇంటి పైకి దౌర్జన్యంగా వెళ్లి దాడి చేయడమే కాకుండా బాధితురాలిపై కేసు పెట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, శ్యామలను వేధింపులకు గురిచేస్తే, శ్యామలపై తప్పుడు కేసులు పెడితే రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేస్తామని ఆయన హెచ్చరించారు.





## గణేష్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**- ఎస్ ఐ నరేష్ యాదవ్**

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :** గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, భద్రతా ప్రమాణాలతో నిర్వహించాలని రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ మండపాల నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. మండపాల నిర్వాహకులు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, ప్రజలకు మరియు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌లు, అగ్నిప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. మండపాల వివరాల ఆన్‌లైన్ నమోదు కోసం తెలంగాణ పోలీస్ పోర్టల్‌ను వినియోగించాలని సూచించారు. అత్యవసర సమాచారం కోసం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌ను 8712685035 నంబర్‌లో సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు...

## సీఈఐఆర్ సాంకేతికతతో మొబైల్ రికవరీ

**బాధితుడికి ఫోన్ అప్పగించిన ఎస్సై సుజన్ కుమార్**



**దేవరుప్పుల, సెప్టెంబరు 12(ప్రజాజ్యోతి):** సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించారు. మండలంలోని రాంబోజిగూడెం గ్రామానికి చెందిన రాంపల్లి యాదగిరి గత ఏడాది అక్టోబర్ 23న తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై ఆయన పోలీసులను ఆశ్రయించగా, సీఈఐఆర్ సాంకేతికతను ఉపయోగించి ఆ ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకుని బాధితుడు యాదగిరికి శనివారం అందజేసినట్లు ఎస్సై సుజన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..సీఈఐఆర్ విధానం ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా గుర్తించి బాధితులకు ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి, అవసరమైన వివరాలను సమర్పించాలని ఆయన సూచించారు.

## కమలంలో చేరిన బీఆర్ఎస్ నేత మోహన్ రెడ్డి



**నల్లబెల్లి, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మామిండ్ల వీరయ్యపల్లె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ మామిండ్ల మోహన్ రెడ్డి శనివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. మండల బీజేపీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో, బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో మోహన్ రెడ్డికి పార్టీ కండువా ప్రాప్తింపజేసి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. రోజురోజుకూ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణకు ఈ చేరికలే నిదర్శనమని, రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో బీజేపీని మరింత బలోపేతం చేస్తామని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో పార్టీ అందిస్తున్న సేవలకు ఆకర్షితుడనై బీజేపీలో చేరినట్లు మోహన్ రెడ్డి తెలిపారు.?ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చు వెంకటేశ్వర్ రావు, మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ధర్మారం క్రాంతి కుమార్, యువమోర్చా నాయకుడు తిమ్మాపురం శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజును పరామర్శించిన దావెరా అనిల్ కుమార్



**దేవరుప్పుల, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి) :** మండలంలోని చిన్నమడూర్ గ్రామానికి చెందిన జనగం రాజు ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకుని హన్మకొండలోని రాజయ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటుండగా శనివారం దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్ ఆసుపత్రికి వెళ్లి జనగం రాజును పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్, అప్పిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ కౌడగాని అనూష నరసింగరావు, మండల నాయకులు మోటికే చంద్రశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు కూకట్ల కొమురయ్య, గనుపాక ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అందని ద్రాక్షగా నిత్యవసర ధరలు



**నల్లబెల్లి, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి) :** రోజురోజుకూ పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలు పేద, మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నాయని ఏఐఎఫ్ డిడబ్ల్యూ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమయ్యా యని ఆమె విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్యాస్ సిలిండర్ ధర ?1000కి చేరడంతో సామాన్యులు రీఫిల్ చేయించుకోలేక మళ్లీ కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారని పేర్కొన్నారు. మార్కెట్లో కిలో ఉల్లిపాయలు ?100, లీటర్ వంటనూనె ?200 పలుకుతుండగా.కందిపప్పు, పెసరపప్పు, బియ్యం, చింతపండు, పంచదార సహా అన్ని సరుకుల ధరలు రెట్టింపయ్యాయని అన్నారు. రోజువారీ కూలీ పనులు చేసుకునే మహిళలు కుటుంబ పోషణ భారమై అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు తక్షణమే స్పందించి గ్యాస్, నిత్యవసర ధరలను తగ్గించి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ చార్జీల

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణలో విద్యావ్యవస్థ నిర్వీర్యం
- ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్తా నాగరాజు




**నర్సంపేట సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, పేద విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందని ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మార్తా నాగరాజు విమర్శించారు. శనివారం నర్సంపేటలో ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలోఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉండడం వల్ల బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం కాలేజీలకు బకాయిలు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తూ ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేధిస్తున్నాయని అన్నారు. ఇంతటి కీలకమైన అంశంపై అసెంబ్లీలో కనీసం చర్చించకపోవడం సిగ్గుచేటన్నారు. అదేవిధంగా హాస్టల్లో చదువుకునే పేద పిల్లలకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచకపోవడం దారుణమని, నిత్యావసర ధరలు ఆకాశాన్నంటుతున్నా పదేళ్ల క్రితం ఉన్న తక్కువ చార్జీలే ఇప్పటికీ ఇస్తుండడం వల్ల విద్యార్థులు సరైన భోజనం కూడా లేక అల్లాడుతున్నారని, వెంటనే హాస్టల్ చార్జీలను రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో 15 నుండి 20 ఏళ్లుగా పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఇప్పటికీ పర్మినెంట్ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పద్ధతిలోనే కొనసాగించడం అన్యాయమని, వారిని వెంటనే పర్మినెంట్ చేయాలని అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, హాస్టల్స్,కే జి బి లలో ఖాళీగా ఉన్న వేలాది ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కల్లెపల్లి రాకేష్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## లహరి పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు

- మట్టి వినాయకుని తయారీ పై విద్యార్థులకు అవగాహన
- మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని పరి రక్షిద్దాం
- కరెస్పాండెంట్ రవిచందర్





**రాయపర్తి, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి పబ్లిక్ స్కూల్లో శనివారం రోజున ముందస్తుగా వినాయక చవితి పర్వదినమును పురస్కరించుకొని మట్టి గణపతుల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.రవిచందర్ మాట్లాడుతూ ప్రకృతి నుంచి తీసిన మట్టిని మళ్లీ ప్రకృతిలోనే కలిపేట ట్లుగా మట్టి వినాయకులను తయారు చేసి, పూజించాలని, సహజసిద్ధమైన రంగులనే వాడాలని, నీరు కాలుష్యం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండాలని, కృత్రిమ రంగుల వినాయక విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేయడం ద్వారా విషపూరితమైన రసాయనిక పదార్థాలు కలిసి జీవరాశులకు, పర్యావరణానికి ప్రమాదం ఏర్పడుతుందని సూచించారు. తదుపరి పాఠశాల విద్యార్థులు తయారుచే సిన మట్టి వినాయకులను పరిశీలించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మట్టి గణపతి విగ్రహాలను తయారుచేసిన విద్యార్థులు రియాన్సిక, రాజేందర్, వికిందర్, శ్రణవి, జె.రాజేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు టి.ఉమారాణి ఉపాధ్యాయులు జ్యోతి, స్వర్ణలత, స్రవంతి, శ్వేత, రవళి పాల్గొన్నారు.

# పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం



**హసన్‌పర్తి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్‌లో శనివారం మెట్టు శ్యాంసుందర్‌రెడ్డిఅధ్యక్షతన తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి మాట్లాడుతూ.. నైజాం పాలనలో ప్రజలు తీవ్ర దోపిడీ, అణచివేతకు గురైన సమయంలో ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ ప్రజలను చైతన్యపరిచి సాయుధ రైతాంగ పోరాటాన్ని నడిపాయని తెలిపారు.

భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టు ఉద్యమానిదేనన్నారు. బద్దం ఎల్లారెడ్డి, మఖ్దూమ్ మొహియుద్దీన్, నల్ల నరసింహులు, రావి నారాయణరెడ్డి వంటి పోరాట యోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజాస్వామిక పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు, నిరుద్యోగులకు భారీగా ఉద్యోగాలు, ప్రజల ఖాతాల్లో నగదు జమ వంటి హామీలను పాలకులు అమలు చేయలేదని విమర్శించారు. రైతు ఉద్యమాలు, ప్రజా నిరసనలు పాలకుల విధానాలపై పెరుగుతున్న ప్రజా వ్యతిరేకతకు నిదర్శనమన్నారు. సీనియర్ నాయకుడు మోతె లింగారెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పౌర హక్కుల పరిరక్షణకు ప్రజలు మరో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో షేక్ బాబు, రేణికుంట్ల రాజయ్య, గోపు బుచ్చిరెడ్డి, గోపు శ్రీనివాస్‌రెడ్డి, ముజ్జిగ పరశురాములు, గోపరాజు భద్రయ్య, మహిపాల్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శలో ఘనంగా మాక్ పోలింగ్





- విద్యార్థులకు మాక్ పోలింగ్‌తో ఎన్నికలపై అవగాహన
- పాఠశాల లీడర్ ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకున్న విద్యార్థులు

**కాటారం, సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల లీడర్, హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ పదవుల కోసం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, ఆసక్తి ఉన్న విద్యార్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. అనంతరం పోటీలో ఉన్న విద్యార్థులు తమ మేనిఫెస్టోలను రూపొందించుకుని, పాఠశాల అభివృద్ధి కోసం తాము చేపట్టబోయే కార్యక్రమాలను తోటి విద్యార్థులకు వివరించారు. తరగతి గదుల్లో ప్రచారం నిర్వహిస్తూ తమకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఒక తరగతి గదిని పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసి, బ్యాలెట్ బాక్స్, డెమో ఈవీఎం, ఓటరు జాబితా తదితరాలను సిద్ధం చేశారు. విద్యార్థులను వరుసలో నిలబెట్టి గుర్తింపు కార్డులను పరిశీలించిన అనంతరం ఓటు వేసే అవకాశం కల్పించారు. వేలికి సిరా గుర్తు వేసే విధానాన్ని కూడా విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం ఎంతో అవసరమన్నారు. మాక్ పోలింగ్ ద్వారా నిజమైన ఎన్నికల్లో జరిగే నోటిఫికేషన్, నామినేషన్లు, ప్రచారం, పోలింగ్ వంటి ప్రక్రియలను విద్యార్థులు ప్రత్యక్షంగా తెలుసుకున్నారని తెలిపారు. ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా నైతికంగా వినియోగించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**



**నర్సంపేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** సార్ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా 18వ వార్డుకి సంబంధించిన 155,156వ బూత్ ఓటర్స్‌లో కొంత మంది వివరాలు తప్పుగా ఉన్నందున వారికి నోటీసులు అందగా సోషల్ వెల్ఫేర్ పాఠశాల నందు నర్సంపేట ఎమ్మార్వో సమక్షంలో 86 మంది తమ ధ్రువీకరణ పత్రాల అందజేసి సరైన వివరాలను నమోదు చేసుకోవడం జరిగింది. ఇంకా నోటీసులు అంది, తమ వివరాలను అందజేయని వారు, మరలా ఒక రోజు సార్ ప్రక్రియ కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని.. ఒకరోజు ముందే అందరికీ సమాచారం ఇస్తామని వారంతా కావాల్సిన ధ్రువీకరణ పత్రాలు అందజేసి తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా తమ పిలుపు మేరకు వచ్చిన 86 మందికి మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ లక్కర్స్ రమేష్,వార్డు అధ్యక్షులు బిట్ల మనోహర్, వార్డు ఉపాధ్యక్షులు నకినబోయిన మహేష్, భూషణబోయిన రవి,యూత్ అధ్యక్షులు బత్తుల శివకృష్ణ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల, సెప్టెంబరు 12 (ప్రజాజ్యోతి):** మండలంలోని నిర్మాల గ్రామానికి చెందిన కట్ట ఐలయ్య, నాగట్టి సిద్ధయ్యలు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి శనివారం పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,ఎవరు అధైర్యపడవద్దని బీఆర్ఎస్ పార్టీ, తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటి మల్లారెడ్డి, మేడ రాందయాకర్,మేడ చిరంజీవి, మేడ రాంచందర్, వార్డు మేంబర్ బింగి శ్రీనివాస్, వడ్లకొండ నరేష్, మేడ శ్రీను, మేడ శేఖర్, వడ్లకొండ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పారదర్శకత కోసమే స్మార్ట్ రేషన్ కార్డులు

**లబ్ధిదారులకు పంపిణీ చేసిన సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్**



**దేవరుప్పుల, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** రేషన్ సేవల్లో పారదర్శకత,సౌలభ్యం పెంచేందుకే ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందని దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో అర్హులైన లబ్ధిదారులకు శనివారం స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ.. క్యూఆర్ కోడ్ వంటి ఆధునిక సదుపాయాలతో రేషన్ సేవలు ఇకపై మరింత సులభతరం కానున్నాయన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు పకడ్బందీగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్ర కోమలత, పంచాయతీ కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు చిలుకూరి నర్సయ్య, గోడిశాల శ్రీనివాస్, కారుపోతుల సందీప్, రమేష్,కారోబార్ వెంకట్‌రెడ్డి,పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవ మండపం నిర్వహకులు... జాగ్రత్తలు పాటించాలి

**- ఎస్సై ముత్యం రాజేందర్**



**రాయపర్తి, సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు గణేష్ నవరాత్రులలో మండపాల నిర్వహణకు భద్రతా నియమాలు పాటించడం చాలా అవసరం అని రాయపర్తి ఎస్సై ముత్యం రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పోలీస్, విద్యుత్ ,అధికారుల నుండి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. అని ప్రమాదాలు జరగకుండా ఎలక్ట్రిషియన? చతో వైరింగ్ చేయించి, నాణ్యమైన ఎంసిబి స్విచ్లు వాడాలి అన్నారు. మండపాన్ని గాలి, వర్షాలకు తట్టుకునేలా దృఢంగా నిర్మించాలి. 24 గంటలు పనిచేసే సిసిటివి కెమెరాలు, భక్తులకు సాయపడేందుకు వాలంటీర్లను కేటాయించాలి. సాధ్యమైనంతవరకు మట్టి వినాయకుడిని ప్రతిష్టించి, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలి. రాత్రి 9 గంటల తర్వాత మైక్లు ఆపేసి, శబ్ద కాలుష్యం లేకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించాలి అన్నారు.

## కొత్తూరులో పెన్షన్ దరఖాస్తుల అర్హతలు పరిశీలన చేసిన అధికారులు



**రాయపర్తి సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో శనివారం చేయూత పెన్షన్ దరఖాస్తులపై అర్హతల పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) కూచన ప్రకాష్ గ్రామానికి విచ్చేసి, వచ్చిన పెన్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే లక్ష్యంతోనే ఈ విచారణ చేపట్టినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్, వార్డు మెంబర్లు చిర్రా నాగరాజు, దొమ్మటి లలిత రమేష్‌లతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వి ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి చండీశ్వర్ క్రీడలో విశేష ప్రతిభ

ఆలేరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వి ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి బైరి చండీశ్వర్ క్రీడలో విశేష ప్రతిభ కనబరిచి అండర్ 17 జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కబడి వాలీబాల్ విభాగాల్లో జిల్లా స్థాయికి ఎంపిక కావడంతో పాటు



100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం 200 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. చండీశ్వర్ సాధించిన విజయాల పట్ల కళాశాల ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప వైస్ ప్రిన్సిపల్ రాజు హర్షం వ్యక్తం చేసి విద్యార్థిని అభినందించారు. అనంతరం మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలోను ప్రతిభ కనబరచడం అభినందనీయం అని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం చండీశ్వర్ ను శాలువతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరశురాములు లావణ్య మధుసూదన్, వీరాచారి కమలాకర్ సునంద కృష్ణ ఉప్పాచారి రమేష్ ఇందిరా లావణ్య నమీర జాస్మన్ ఆంజనేయులు సింధు నర్మదా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చింతకింది మురారి కి ఘన సన్మానం

ఆలేరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం వారు డాక్టర్ చింతకింది మురాహరి కి పరంపర్య వైద్య మహా సంఘం ఆధ్వర్యంలో శనివారం శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ



నిరంతర వైద్య విజ్ఞాన సదస్సు ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా మురాహరి వారి సేవలను గుర్తించి అవార్డు ప్రధానం చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో చిక్క శ్రావణ్, బేధీ రాములు, ఆడెపు బాలస్వామి, సంతోష్ ,రవి , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి మేకలు మృత్యువాత



ఆలేరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలం గిరిబోయిన గూడెం గ్రామానికి చెందిన అంగడి యాదగిరి, బోట్ల యాదయ్యలకు చెందిన మూడు మేకలు శనివారం గ్రామ శివారులో రోజులాగే మేత మేస్కుంటూ వెళ్లి ట్రాన్స్ఫారం పక్కన ఉన్న కరెంటు తీగలకు తగిలగా కరెంటు షాక్ రావడంతో అక్కడిక క్కడే మేకలు చనిపోయాయి. ఒకసారి మేకలు లేవని కాపరి చూడడంతో మృత్యువాత పడ్డ మేకల్ని చూసి లబోదిబోమని ఏడ్చాడు. ఒక క్షణంలో మేకలు కరెంటు షాక్ తగిలి చనిపోవడం తో నేల మీద కుప్పకూలిపోయాడు. వాటి విలువ 60 వేల రూపాయలు ఉంటాయి. ప్రభుత్వం మేకల కాపర్లను ఆదుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని తొలగించిన మున్సిపల్ సిబ్బంది

ఆలేరు, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో శనివారం కురిసిన వర్షానికి ప్రధాన రోడ్డుకు ఇరువైపులా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొంది.విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్ వెంటనే స్పందించి, వర్షపు నీరు నిలిచిన ప్రాంతాలను పరిశీ లించారు. అనంతరం నీటిని మురుగు కాలువల్లోకి మళ్లించాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.చైర్మన్ ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి డోజర్ సహాయంతో రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని డ్రైనేజీలోకి మళ్లించారు. ముఖ్యంగా బస్టాండ్ ముందు, రైల్వే గేట్ మూసికోల్ మోరి వద్ద రోడ్డుకు ఇరువైపులా నిలిచిన నీటిని తొలగించి, ప్రజలకు



రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.మున్సిపల్ చైర్మన్ వెంటనే స్పందించి అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో నీటిని తొలగించ డంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్9వ వార్డు పస్తం ఆంజనేయులు, రెండో వార్డ్ కౌన్సిలర్ వానరాశి మరియమ్మ మార్క్ మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లో--వోల్టేజ్‌తో రైతుల గోస.. "బీజేపీ మహా ధర్నా"

### జలాల్‌పూర్ సబ్‌స్టేషన్ ఎదుట భారీ నిరసన

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):
మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర లో–వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం జలాల్‌పూర్ సబ్‌స్టేషన్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడి పిలుపు మేరకు రూరల్ అధ్యక్షుడు మేకల రవీందర్‌రెడ్డి, టౌన్ అధ్యక్షుడు డబ్బుకారు సాహెష్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిరసన చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏలే చంద్రశేఖర్ హాజరై మాట్లాడారు. లో–వోల్టేజ్ కారణంగా రైతులు వ్యవసాయ మోటార్లు నడపలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విద్యుత్ సమస్యను అధికారులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. ధర్నాలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీ రాజేందర్‌రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చెరుకు వెంకటేశం, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్ జిల్లా అధ్యక్షుడు గంజి బసవలింగం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సీత మానస, కౌన్సిలర్ శ్రీరామ్ మంజుల లింగస్వామి, రచ్చ సత్యనారాయణ, బీజేపీ నాయకులు, కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## గుడిపల్లిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం 500 మందికి కార్పొరేట్ వైద్య సేవలు

-సర్పంచ్ కూన్రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శిబిరం ఏర్పాటు
-సహకారం అందించిన ప్రముఖ యశోద హాస్పిటల్' వైద్య బృందం
-ఉచితంగా పరీక్షలు, మందులు మరియు కళ్లద్దాల పంపిణీ
-యశోద హాస్పిటల్ వైద్యంలో 20 శాతం ప్రత్యేక డిస్కౌంట్ ప్రకటన

దేవరకొండ, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి) :
ప్రజా ఆరోగ్యమే పరమావధిగా గుడిపల్లి గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో, ప్రముఖ యశోద హాస్పిటల్ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ శుక్రవారం అత్యంత విజయవంతంగా ముగిసింది. గుడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా జరిగిన ఈ శిబిరంలో దాదాపు 500 మంది గ్రామస్తులు ఉచితంగా కార్పొరేట్ వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ హెల్త్ క్యాంప్‌లో యశోద హాస్పిటల్స్ నిపుణులైన డాక్టర్ వీరారెడ్డి, ఆర్థో నిపుణులు డాక్టర్ అమీరా, గైనకాలజిస్ట్ డాక్టర్ మధుర దుర్గా మరియు వారి ప్రత్యేక వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు అందించారు.ఉచిత సేవలు మరియు మందుల పంపిణీ శిబిరానికి వచ్చిన ప్రజలకు కంటి పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు గైనక్ పరీక్షలతో పాటు ఈసీజీ , బీపీ మరియు షుగర్ పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. పరీక్షల అనంతరం బాధితులకు అవసరమైన కళ్లద్దాలను, మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాకుండా, ఈ క్యాంప్‌లో పరీక్షించుకున్న వారిలో ఎవరికైనా పెద్ద ఆరోగ్య సమస్యలు ఉండి, ఇక్కడ ఇచ్చిన ఒపి స్లిప్‌తో యశోద హాస్పిటల్‌కు వస్తే వైద్య ఖర్చులలో 20% రాయితీ ఇస్తామని యాజమాన్యానికి, వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు. ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకూడదనే ముందు జాగ్రత్తతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. ప్రజారోగ్యంతో పాటు విద్యార్థుల పౌష్టికాహారం కోసం మా పాఠశాల









వైద్యులు హామీ ఇచ్చారు.ముందు జాగ్రత్త చర్యగా ఆరోగ్య రక్షణ ఈ సందర్భంగా సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. మా గ్రామ ప్రజల ఆరోగ్యంపై ఉన్న శ్రద్ధతో తాము అడగగానే స్పందించి, ఉచితంగా ఈ మెగా క్యాంప్ నిర్వహించడానికి ముందుకు వచ్చిన యశోద హాస్పిటల్ పిల్లలకు ప్రతి వారం చికెన్ కూడా అందిస్తున్నాం అని తెలిపారు.గ్రామ ప్రజల కోసం ఇంతటి బృహత్తర ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ రాజశేఖర్ రెడ్డిపై మరియు సేవలు అందించిన యశోద హాస్పిటల్ వైద్యులపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా "ఏర్పుల శ్రీనివాస్"

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):
మండలంలోని మెహర్‌నగర్ గ్రామానికి చెందిన ఏర్పుల శ్రీనివాస్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా



ఏర్పుల శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బీర్ల ఐలయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే పోచంపల్లి కాంగ్రెస్ నాయకులు పీఏసీఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, పోచంపల్లి పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతుల వెంకటేశం యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాసుల అంజయ్య, 2వ వార్డు కౌన్సిలర్ కొండమడుగు ఎల్లస్వామి, సామ మధుసూదన్ రెడ్డి, సామ మోహన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, నల్లా నాగేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.
పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఏర్పుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ప్రపంచ మానవాళికి ఆదర్శం మొహమ్మద్ ప్రవక్త

### మమ్మద్ ప్రవక్త సూచించిన శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి

భువనగిరి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) మక్కా మసీదు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన,సిరతున్ నబి జల్సా కార్యక్రమం పహాడీ నగర్ మక్కా



మసీదులో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లింలు రావడం జరిగింది అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ జమ్మియతుల్ ఉలేమా ఎ హింద్ ప్రధాన కార్యదర్శి ముఫ్తీ మహమూద్ జుబేర్ కాస్మి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త(స) ఈ లోకంలో మానవాళికి జాతి కుల వర్గ భాష భేదాలు ఏమీ లేకుండా మానవు లంతా సమానమే అని చాటి చెప్పారు ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని ఆదరించాలని మానవు లంతా,మమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన అడుగుట జాడల్లో నడవాలని శత్రువులను సైతం ప్రేమించే గుణం ఉన్న వ్యక్తి మహమ్మద్ ప్రవక్త గారు అని శాంతి మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని ప్రపంచ మానవాళికి ఆయన సూచన చేశారు అన్యాయాన్ని ఎదిరించి న్యాయం కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహమ్మద్ ప్రవక్త అని ఇస్లాం అంటేనే శాంతి అని శాంతి అంటేనే ఇస్లామని ఆయన సూచించారు పేదవారి పట్ల దయ చూపండి అని ఆకాశంలో ఉన్న దేవుడు మీపై దయ చూపుతాడని మానవులలో అందరికంటే గొప్పవాడు ఇతరులకు ఉపయోగపడే వాడని మహమ్మద్ ప్రవక్త గారు సూచించారు.ఈ కార్యక్రమంలో హజరత్ మౌలానా సయ్యద్ అక్బర్ సాహెబ్ ముఫ్తీ గయాసుద్దీన్ రహమాని సాహెబ్ మొహమ్మద్ హుషారుద్దీన్ సని సాహెబ్ జాఫర్ పాషా సాహెబ్ ఫసియుద్దీన్ నద్వి సహబ్ థౌసీఫ్ సాహెబ్ ఫెరోస్ సహబ్ సయ్యద్ బాకీ యాతుల్లా సహబ్ ముఫ్తీ అజహార్ సాహెబ్ ఇమాదుల్ హసన్ సాహెబ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## సమృద్ధిగా వర్షాలు కురవాలని దేవరకొండ ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు

దేవరకొండ, సెప్టెంబర్ 12,( ప్రజా జ్యోతి) :
సకాలంలో వర్షాలు కురిసి, రైతాంగం పచ్చని పంటలతో కళకళలాడాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ దేవరకొండ పట్టణంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. దేవరకొండ ఈద్గా కమిటీ, మదర్స మిస్బా ఉల్ ఉలుమ్ మరియు జమీయత్ ఉలేమా ఏ హింద్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆదివారం ఉదయం 8:00 గంటలకు స్థానిక ఈద్గా మైదానంలో వర్షాల కోసం ప్రత్యేక నమాజ్ ఎ ఇస్తిస్కా ప్రార్థనలు జరగనున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహక కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు, రైతుల సంక్షేమం మరియు రాష్ట్రంలో నెలకొన్న వర్షభావ పరిస్థితులు తొలగిపోవాలని అల్లాహ్ ను వేడుకునేందుకు ఈ ప్రత్యేక నమాజ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలందరి సంక్షేమం, వ్యవసాయం వృద్ధి చెందడమే ఈ ప్రార్థనల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.దేవరకొండ పరిసర ప్రాంతాల్లోని ముస్లిం సోదరులందరూ ఈ పుణ్యకార్యంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, సకాలంలో ఉదయం 8 గంటలకల్లా అధిక సంఖ్యలో పాల్గొని, ఈ ప్రత్యేక ప్రార్థనలను విజయవంతం చేయవలసిందిగా ఈద్గా కమిటీ విజ్ఞప్తి



చేస్తోంది. కార్యక్రమ వివరాలు:
వేదిక: ఈద్గా మైదానం, దేవరకొండతేదీ: ఈ నెల 13 ఆదివారం,
సమయం: ఉదయం 8:00 గంటలకు

## మట్టి గణపతినే పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి) :
వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహిత మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్ఠించి, పూజించాలని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు



భాగస్వామి కావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. రసాయన రంగులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, నదులు, ఇతర నీటి వనరుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల జలచరాలతో పాటు పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరించారు.మన ప్రకృతిని కాపాడుకోవడం అందరి ప్రాథమిక బాధ్యత అని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. భావిత రాలకు స్వచ్ఛమైన, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించేందుకు మట్టి గణపతి విగ్రహాలనే వినియోగించాలని సూచించారు. భక్తితో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ, పర్యావరణహితంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆయన ప్రజలను కోరారు.మట్టి గణపతినే పూజిద్దాం... పర్యావరణాన్ని కాపాడే యజ్ఞంలో భాగమవుదాం... ప్రకృతిని పరిరక్షిద్దాం.. భావితరాలను కాపాడుదాం అని ఆయన ఈ సందర్భంగా నినదించారు.

## రైతాంగ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

### జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

అనంతగిరి మండలం శాంతినగర్( ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12 2026
అనంతగిరి మండలం శాంతినగర్‌లో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించి అమరవీరుల స్థూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా *జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ,భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతులు సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. అమర



వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు ప్రజలను చైతన్యపరచాలని పిలుపునిచ్చారు. రైతులు, కూలీలు, పేదల సమస్యలపై నిరంతరం పోరాడాలని అన్నారు. నేటి తరానికి రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, అమరవీరుల త్యాగాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి ఎర్రసాని రవి, దేగ వీరన్న, బత్తిని వీరబాబు, సర్పంచ్ వాడకొప్పుల ఉమ, ఉపసర్పంచ్ గరిడేపల్లి స్వాతి, నాగభద్రం తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ బీసీ కమ్యూనిటీ హాల్ కు స్థలం సేకరణ

అనంతగిరి మండలం( ప్రజా జ్యోతి ) అమీనాబాద్ సెప్టెంబర్ 12 2026
అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామ పంచాయతీ ప్రత్యేక సమావేశంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తీర్మానం ఆమోదం పొందింది.తీర్మానం అనంతరం గ్రామంలోని 8 కుంటల ప్రభుత్వ స్థలాన్ని బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రెవెన్యూ అధికారులు ఆర్ఐ వెంకటనగేష్ హద్దులు కేటాయించి, పంచాయతీ రాజ్ డీఈ సాయిరాం కు అధికారికంగా అప్పగించారు.గ్రామస్తుల



సహకారంతో స్థలాన్ని పరిశీలించి హద్దులు నిర్ణయించి అప్పగింత ప్రక్రియ పూర్తి చేశారు.అనంతరం పంచాయతీ రాజ్ డీఈ సాయిరాం మాట్లాడుతూ.. త్వరలోనే ఈ స్థలంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో అధునాతన సౌకర్యాలతో ఈ హాల్ నిర్మాణం జరగనుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ...తమ గ్రామానికి బీసీ కమ్యూనిటీ హాల్ మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో గ్రామంలోని బీసీలతో పాటు అన్ని వర్గాల వారికి శుభకార్యాలు, సమావేశాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి నరేష్, ఉప సర్పంచ్ కవిత, వార్డు సభ్యులు లక్ష్మణ్, లక్ష్మి నారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, గ్రామస్తులు వీరబాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

### శ్రీ వైష్ణవి కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్

భువనగిరి,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)
విద్యార్థులు పట్టుదలతో చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరి,ఆర్థికంగా అభివృద్ధి చెందాలని,శ్రీ వైష్ణవి కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. శనివారం శ్రీ వైష్ణవి కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు భువనగిరి పట్టణంలోని స్థానిక ఎం ఎన్ ఆర్ గార్డెన్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, పట్టణంలో గత 12 సంవత్సరాల నుండి కళాశాలలో నడుపుతూ విద్యార్థుల ఉన్నత చదువులకు సహాయ సహకారాలు అందిస్తూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా ఒక సముచిత స్థానాన్ని,అందిస్తుందని కళాశాలలో విద్యాభ్యాసం నేర్చుకున్న విద్యార్థులు ప్రస్తుతం ఉద్యోగాలు సంపాదించి మంచి,మంచి స్థానాలలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.రాష్ట్రంలో కళాశాలను అగ్ర స్థానంలో గుర్తింపు పొందే విధంగా తమ వంతు సహకారం అందిస్తున్నామని ఆయన తెలిపారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం మాట్లాడుతు విద్యార్థులు చెడు వ్యసనలకు దూరంగా ఉండి,బంగారు భవిష్య త్తును నాశనం చేసుకో వద్దని,పట్టుదలతో,పోటీ తత్వంతో మంచి మార్కులు సాధించి కళాశాల పేరు గుర్తింపు ఉండేలా తెచ్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గడ్డం సోమ్ చంద్,అధ్యాపకులు, విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాలి

**– అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** బురుగుల్, గునుకుల్ గ్రామాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ మహ్మద్‌నగర్ మండలం బురుగుల్, గునుకుల్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను జుక్కల్ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

బురుగుల్, గునుకుల్ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల నంబర్లు 238, 241లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. మహ్మద్‌నగర్ తహసీల్దార్‌తో కలిసి ఎస్ఐఆర్ పనుల పురోగతిని సమీక్షించారు. గునుకుల్ గ్రామంలో ఓటర్ల నుంచి సమర్పించిన సంబంధిత పత్రాలను పరిశీలించి, వివరాల నమోదు మరియు పత్రాల పరిశీలన తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ, సంబంధిత పత్రాల పరిశీలన తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు.

అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వివరాల నమోదు లేదా పత్రాల పరిశీలనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పేర్లను గుర్తించి, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేక ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, ఓటర్లు సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తులపై వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు.

అనంతరం బురుగుల్ గ్రామంలోని టీకాల కేంద్రాన్ని కూడా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్ సందర్శించి, అక్కడ అందుతున్న సేవలు, కార్యక్రమాల అమలు తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌నగర్ తహసీల్దార్, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాల ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి

- 2వ వర్ధంతి సందర్భంగా నివాళులు
- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి
- సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు ఉద్యమంలో తనదైన ముద్ర వేసిన మహోన్నత నాయకుడు, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన యోధుడు, ప్రముఖ మేధావి, సీపీఐ(ఎం) అఖిల భారత పూర్వ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రజా ఉద్యమాల ధృవతార అని సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి సందర్భంగా ఆయనకు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో వామపక్ష ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో సీతారాం ఏచూరి అత్యంత కీలకమైన పాత్ర పోషించారని అన్నారు. విద్యార్థి ఉద్యమం నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ అంచెలంచెలుగా జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగారని తెలిపారు. దేశంలో సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీతారాం ఏచూరి జీవితాంతం పోరాడారని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కార్మికులు, రైతులు, పేదలు, అణగారిన వర్గాలు, సామాన్య ప్రజల హక్కుల కోసం ఆయన నిరంతరం గొంతెత్తారని అన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వాటి పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు.

పార్లమెంటరీ వ్యవస్థపై లోతైన అవగాహన కలిగిన సీతారాం ఏచూరి, ప్రజా సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించడంలో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు, దేశంలో విస్తృత ప్రజా ఐక్యత నిర్మాణం కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు.

సీతారాం ఏచూరి గొప్ప రాజకీయ నాయకుడే కాకుండా మార్క్సిస్టు సిద్ధాంతంపై లోతైన అవగాహన కలిగిన మేధావి, అద్భుతమైన వక్త, రచయిత అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. సంక్లిష్టమైన రాజకీయ, సామాజిక అంశాలను కూడా సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించే ప్రత్యేక నైపుణ్యం ఆయనకు ఉండేదన్నారు.

దేశంలో ప్రజాస్వామ్య, లౌకిక విలువల పరిరక్షణ కోసం విభిన్న రాజకీయ పార్టీలతో, ప్రజాస్వామ్య శక్తులతో ఐక్యతను నిర్మించేందుకు సీతారాం ఏచూరి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం ఐక్య పోరాటాలు సాగించాల్సిన అవసరాన్ని ఆయన ఎల్లప్పుడూ నొక్కిచెప్పారని గుర్తు చేశారు.

"ప్రజల కోసం పోరాడే ప్రతి ఉద్యమంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆలోచనలు, సిద్ధాంతాలు, పోరాట స్ఫూర్తి మనకు ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయి" అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణ కోసం మరింత ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరి ఆశయాలను, సిద్ధాంతాలను, పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు "కామ్రేడ్ సీతారాం ఏచూరి అమర్ రహే!", "సీతారాం ఏచూరి ఆశయాలు వర్ధిల్లాలి!", "ప్రజా ఉద్యమాలు వర్ధిల్లాలి!" అంటూ నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కామారెడ్డి జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కొత్త నరసింహులు, నారాయణ, ప్రవీణ్, మాసయ్య, రవి, వార్డు సభ్యులు ఎల్లవ్వ, శ్యామల, రమణ, సిద్ధవతో పాటు పలువురు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు పాల్గొని కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం కంకణ బద్దులవుదాం - ఈగల్ ఫోర్స్..





**భీమ్ గల్ సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** గ్రామ పొలిమేర లోకి చేరిన మత్తు పదార్థాలను తరిమి కొట్టి డ్రగ్స్ రహిత సమాజం కోసం కంకణ బద్దులవుదాం అని ఈగల్ ఫోర్స్ అడ్వైజర్ కొండవీటి శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. శని వారం భీంగల్ మండలం లింబాద్రిగుట్ట దేవస్థానంలో నిర్వహించిన యాంటీ డ్రగ్స్ ప్రోగ్రాంకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వలన జీవితాలు అతలాకు తలం అవుతున్నాయని. కొందరు లాభాపేక్షతో విక్రయాలు కొనసాగిస్తూ ప్రజల జీవితాలతో చెలగాటమాడుతు న్నారని ఆయన విమర్శించారు. చిన్నారులను తల్లిదండ్రులు ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలని ఆయన కోరారు. ఎస్సై శంకర్ మాట్లాడుతూ గ్రామాల్లో గంజా తో పాటు మత్తు పదార్థాలు విక్రయిస్తే తగిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి విక్రాయిలర్ విషయాన్ని తెలియపరిస్తే వారి వివరాలు గోప్యంగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. గంజాయి సేవించడం వల్ల అనారోగ్యానికి గురవుతారని ఆయన వివరించారు గాంజా సేవిస్తూ పట్టుబడితే భవిష్యత్తు అందాకారమవుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ టీం అడ్వైజర్స్ ఉట్నూర్ సాగర్, అడ్వాల శ్రీనివాస్, పంతుల మనోహర్, కొనింటి అనిల్ కుమార్, మీనుగు నాగరాజు, శెట్టి శ్రీనివాస్, భీంగల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



**ఏర్గట్ల, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** ఏర్గట్ల గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ సర్పంచ్ కొలిప్యాక ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఉపేంద్ర మాట్లాడుతూ కొత్తగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందుతాయని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, రెవెన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---



## 14 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

**– సుమారు రూ.5 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసిన టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి..**

**కొండాపూర్, 12 సెప్టెంబర్ ప్రజా జ్యోతి :** అనారోగ్యంతో వైద్య చికిత్సలు చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని టీజీఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను 14 మంది లబ్ధిదారులకు సుమారు రూ.5 లక్షల విలువైన చెక్కులను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో భరోసాగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చికిత్స కోసం ఆర్థిక సహాయం అవసరమైన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, ముఖ్యంగా పేద కుటుంబాలకు వైద్య పరంగా అండగా నిలిచేందుకు అనేక చర్యలు చేపడుతోందన్నారు.



చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్కాపూర్ ఉపసర్పంచ్ ప్రవీణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, పార్టీ కార్యకర్తలు నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దౌల్తాబాద్‌లో కాంగ్రెస్ కార్యకర్తల రాస్తారోక్

- బీఆర్ఎస్ అరాచకానికి ప్రజలే బుద్ధి చెబుతారు
- దళితులను అవమానిస్తే భారీ మూల్యం తప్పదు
- బీఆర్ఎస్ అరాచకంపై దౌల్తాబాద్ లో కాంగ్రెస్ శ్రేణుల నిరసన





**హత్నూర 12 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వ్యవహరించిన తీరును నిరసిస్తూ హత్నూర మండల్ దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కర్రే కృష్ణ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అరాచకం గూండాయిజానికి పాల్పడ్డారని ఆరోపించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిన ప్రజాప్రతినిధులు అందుకు భిన్నంగా వ్యవహరించడం దారుణమన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇలాంటి ఘటనలు ఎక్కడా జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమకు తామే నెట్టుకుని, పోలీసులపై దాడి చేసి, తిరిగి తామే బాధితులమన్నట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. దళిత వర్గాన్ని అవమానించేలా బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలు, చర్యలను రాష్ట్ర ప్రజలంతా గమనించారని పేర్కొన్నారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బీఆర్ఎస్ పార్టీ కుసంస్కారానికి, అనాగరిక చర్యలకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరును జీర్ణించుకోలేకే బీఆర్ఎస్ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళితులను అవమానించే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని, ఇందుకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిపిసిసి మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం ఏ అక్కి

## మట్టి గణేష్‌ను పూజిద్దాం

**– పర్యావరణాన్ని కాపాడుదాం – సిఐ శ్రీ. రంగ కృష్ణ**

**– యస్.ఐ. శ్రీ. రంజితత్ కుమార్**







**నర్సాపూర్ 12 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** నర్సాపూర్ పట్టణంలో శనివారం నాడు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు మట్టి గణేష్ విగ్రహాల పంపిణీ",రానున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం సమీపిస్తున్న సందర్భంగా,పర్యావరణ పరిరక్షణలో భాగంగా నర్సాపూర్ మండలానికి చెందిన గిరిదీపం ప్రైవేట్ హై స్కూల్ యొక్క సుమారు 125 మంది విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, మరియు కరస్పాండెంట్ శ్రీ.ప్రవీణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీ. మోసిన్, గార్లు నర్సాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా నర్సాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ. రంగ కృష్ణ, ఆధ్వర్యంలో పర్యావరణం ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. అనంతరం 101 చిన్న మట్టి గణేష్ విగ్రహాలు విద్యార్థులకు అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్,ప్లాస్టిక్ మరియు పర్యావరణానికి హానికరమైన పదార్థాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితం కావడం తో పాటు పర్యావరణానికి నష్టం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితమైన మట్టి గణేష్ విగ్రహాలను ఉపయోగించి వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ జరుపుకోవాలని సూచించారు.

**మట్టి గణేష్ ను పూజిద్దాం :** పర్యావరణాన్ని కాపాడుదాం"అనే సందేశంతో విద్యార్థుల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు,యువత లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యత పెరగడమే కాక, సమాజంలో పర్యావరణహితమైన వినాయక చవితి నిర్వహణకు ప్రోత్సాహం లభిస్తుందని పోలీసులు తెలిపారు. నర్సాపూర?

## వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి..

**– ముందస్తుగా ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలి..**

**– అత్యవసర పరిస్థితుల్లో 112కు సమాచారం – ఎస్సై సోమేశ్వరి**

**కొండాపూర్, 12 సెప్టెంబర్ ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖకు సమాచారం అందించి, అనుమతి పొందాలని ఎస్సై సోమేశ్వరి సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు తప్పక పాటించాలని ఆమె తెలిపారు.


వినాయక మండపాల ఏర్పాటుకు సంబంధించిన పూర్తి వివరాలను జూశీశ్రీఅషవజూశీతీ–ఖశ్రీ.ంజూశీశ్రీఅషవ.స్త్రశీజ.ఱఅ ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఎస్సై సూచించారు.

మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల వివరాలు తదితర అవసరమైన సమాచారాన్ని ముందుగానే నమోదు చేసి పోలీసుల అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.

గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల వద్ద శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే డయల్ 112కు సమాచారం అందించాలని, సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి అవసరమైన సహాయం అందిస్తారని ఎస్సై సోమేశ్వరి తెలిపారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని ఆమె కోరారు.



## నాస్తిపూర్‌లో ఆడపిల్ల పుడితే ఊరంతా పండుగ



**హత్నూర 11సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలో నస్తీపూర్ వెలుగు గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు ఆడపిల్ల పుడితే ఊరంతా పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా తల్లి పిల్లలకు నూతన వస్త్రాలు,పాపల పేర్ల మీద సుకన్య యోజన పథకం కింద 1000 రూపాయలు బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ ఆడపిల్ల అంటేనే సృష్టికే మూల కర్త అని అంటారు. అంతేగాకుండా ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అప్పుడే మహిళలకు గౌరవం పెరుగితేనే అందరికి అమ్మాయిలు దొరుకుతారు సకాలంలో పెళ్లిళ్లు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు స్వప్న, కార్యదర్శి సుజాతా, కోశాధికారి అక్షయ గ్రూప్ లీడర్లు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# కరెంటు కోతలతో రైతన్న విలవిల

- 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి
- రాజగోపాలపేట, కొండం రాజు పల్లి సబ్‌స్టేషన్ల వద్ద రైతుల ధర్నా
- నంగునూరు-గట్ల మల్యాల-ఖాతా రహదారిపై రాస్తారోకో





**నంగునూరు, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** విద్యుత్ కోతలపై అన్నదాతలు ఆగ్రహించారు. విద్యుత్ కోతలతో పంటలకు సాగునీటిని అందించడం ఇబ్బందిగా మారడంతో రైతులు రోడ్డె క్కుతున్నారు. సబ్ స్టేషన్లను ముట్టడించి నిరసన వ్యక్తం చేస్తున్నారు. రహదారులను దిగ్బంధిస్తున్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం కొండం రాజుపల్లి, రాజగోపాలపేట విద్యుత్ సబ్ స్టేషన్లను శనివారం రైతులు ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు ఆందోళన బాట పట్టారు. కరెంటు కోతలతో పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గట్లమల్యాల, ఘనపూర్, ఖాతా, కొండంరాజుపల్లి, సంతోష్ నగర్ గ్రామాలకు చెందిన రైతులు కొండంరాజుపల్లిలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని నినదించారు. ప్రస్తుతం విద్యుత్ కోతలు, సరఫరాలో అంతరాయాలతో సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని రైతులు తెలిపారు. పంటలకు కీలకమైన సమయంలో విద్యుత్ అందక పోవడంతో బోర్లు, మోటార్లపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యుత్ కోతల వల్ల పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నాలుగు కొండం రాజు పల్లి, ఖాత, గణపురం, గట్ల మల్యాల సర్పంచులు సర్పంచులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే పరిష్కరించాలని వారు కోరారు. విద్యుత్ లైన్ మెన్ పోతిరెడ్డి రాములు వినతి పత్రం అందించారు.

**రాజగోపాలపేటలోనూ నిరసన :** కరెంటు కోతలతో పంటలు ఎండి పోతున్నాయని ఆరోపిస్తూ రాజగోపాలపేట గ్రామ రైతులు ఆ గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

రైతుల ఇబ్బందులను విద్యుత్ శాఖ ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తొలగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నిరంతరాయ విద్యుత్ అందించాలని కోరారు. రైతుల పొలాలకు నీరు అందాలంటే విద్యుత్ సరఫరా కీలకమని పేర్కొన్నారు. కరెంటు కోతలు కొనసాగితే సాగు తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం




**సిద్ధిపేట రూరల్,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి):** క్షేత్రస్థాయి నుంచి ఆదివాసీ కాంగ్రెస్ నాయకత్వాన్ని బలోపేతం చేయడంతో పాటు అణగారిన వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని బండి శివకుమార్ అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జిల్లా కమిటీల నియామక ప్రక్రియను చేపడుతున్నట్లు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, సిద్ధిపేట జిల్లాల్లో కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్ష పదవులతో పాటు జిల్లా, తాలూకా స్థాయి పదవులకు ఆసక్తి ఉన్న ఆదివాసీ నాయకుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లోని ఆదివాసీ నాయకులకు పార్టీ పదవుల నియామక ప్రక్రియ, అర్హతలు, దరఖాస్తు విధానంపై వివరించారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుంచి ఆదివాసీ నాయకత్వాన్ని బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. ఆదివాసీలకు రాజకీయంగా మరిన్ని అవకాశాలు కల్పిస్తూ వారి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఇందిరాగాంధీ హయాంలో ఎస్టీలకు రిజర్వేషన్ల ద్వారా వివిధ రంగాల్లో అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీకి వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని కాంగ్రెస్ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు బొమ్మల యాదగిరి, మహిళా అధ్యక్షురాలు ముద్దాం లక్ష్మి, కలిముద్దీన్, రూరల్ మండల అధ్యక్షుడు గారిపల్లి రాములు, రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ కోఆర్డినేటర్ గణేష్ రాథోడ్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదాది రమేష్, ఎన్ఎస్‌యూఐ రూరల్ మండల అధ్యక్షుడు గ్యార రఘుపతి, సంయోదీన్, మహిపాల్ రెడ్డి, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

- పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి - సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్





**సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యేలా నిర్వాహకులు, వాలంటీర్లు ఎల్లప్పుడూ పోలీసులతో సమన్వయం పాటిస్తూ సహకరించాలని, ప్రజలందరూ ఆధ్యాత్మిక వాతావరణంలో, శాంతియుతంగా ఉత్సవాలను జరుపుకోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ పిలుపునిచ్చారు.

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ శనివారం గణేష్ మండప నిర్వాహకులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలపై నిర్వాహకులకు పలు కీలక సూచనలు, మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండప నిర్వాహకులు ముందుగానే గణేష్ మండపం వివరాలు, నిమజ్జనం తేదీ, శోభాయాత్ర రూట్ వివరాలను తెలంగాణ పోలీస్ పోర్టల్ ద్వారా కచ్చితంగా నమోదు చేసి సమాచారం అందించాలన్నారు. ఇంటిమేషన్ ఫారమ్స్ నమోదు చేయడం ద్వారా పోలీస్ బందోబస్తు, రూట్ ప్లానింగ్, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సజావుగా నిర్వహించడానికి వీలవుతుందని తెలిపారు. ప్రతి గణేష్ మండపంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని ఖచ్చితంగా ఫైర్ ఎక్స్‌స్టింగ్విషర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ వైర్ల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాహనాల్లో వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో పైనున్న విద్యుత్ వైర్లు తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండపం వద్ద స్థానిక ఎస్ హెచ్ఓ, విద్యుత్ శాఖ, మున్సిపల్, ఫైర్ అధికారుల అత్యవసర సంప్రదింపు నంబర్ల బోర్డులను స్పష్టంగా ఏర్పాటు చేయాలని అన్నారు. మండపాల వద్ద, శోభాయాత్రలో డీజేలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించకూడదని, సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను, నకిలీ వార్తలను నమ్మవద్దని, ప్రచారం చేయవద్దని అన్నారు. ఇతరుల భావాలను, మత విశ్వాసాలను దెబ్బతీసే ఆక్షేపణీయమైన సంగీతం, పాటలు, స్లోగన్స్ వాడవద్దని సూచించారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్ అదనపు డీసీపీ ఏ ఆర్ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్, ఏసిపిలు, సిఐలు, ఎస్ఐలు, గణేష్ మండపాల నిర్వాహకులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన కరెంటు ఇవ్వాల్సిందే



**చిన్నకోడూరు, సెప్టెంబర్12, (ప్రజాజ్యోతి) :** వ్యవసాయా నికి 24 గంటల పాటు కరెంటు అందించాలని డిమాండ్ చేస్తూ రాజీవ్ రహదారి మల్లారం స్టేజీ వద్ద రైతులు ధర్నాకు దిగారు. దీనితో వాహనాలు నిలిచిపోయాయి. ఓ వైపు వర్షాలు లేక మరో వైపు కరెంటు సక్రమంగా ఇవ్వకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం కరెంటు కోతలతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోతుందన్నారు.

ఖచ్చితంగా నాణ్యమైన కరెంటు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. రైతులకు మల్లారం సర్పంచ్ హరీష్, సికింద్లాపూర్ మాజీ సర్పంచ్ జయవర్ధన్ రెడ్డి, నాయకులు మేడికాయల వెంకటేశంతో పాటుగా బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.

# సురక్షిత సిద్దిపేటే లక్ష్యం





- మహిళా భద్రత, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి
- హెల్ప్ లైన్ నెంబర్ 112 పై ప్రత్యేక అవగాహన కల్పించాలి
- సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్

**సిద్దిపేట,సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** ప్రజల్లో నమ్మకం పెంచేలా పోలీసింగ్ ఉండాలని, అందరూ కలిసికట్టుగా పనిచేసి 'సురక్షిత సిద్దిపేట' సాధనకు కృషి చేయాలని" సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ అన్నారు. శనివారం సిద్దిపేట మహిళా పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందితో సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాళ్ శనివారం ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే, పిర్యాదుదారులు, బాధితులతో వ్యవహరించే తీరు, అవగాహన కార్యక్రమాలు, మహిళా రక్షణ చర్యలపై సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారులు వారి కౌన్సెలర్లతో ఎంతో శాంతంగా, ఓర్పుతో మాట్లాడాలని సమస్యలను సమగ్రంగా విని, ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి సాధ్యమైనంత వరకు సమస్యలను సజావుగా పరిష్కరించేలా చొరవ చూపాలన్నారు. విద్యార్థులకు, ముఖ్యంగా బాలికలకు నాణ్యమైన అవగాహన కార్యక్రమాలను పాఠశాలలు, కళాశాలల్లో క్రమం తప్పకుండా నిర్వహించాలని, ప్రస్తుత డిజిటల్ యుగంలో మహిళలు, యువతులు ఎదుర్కొంటున్న సైబర్ మార్ఫింగ్, సోషల్ మీడియా వేధింపులు ఆన్‌లైన్ మోసాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో 112 హెల్ప్‌లైన్ నంబర్ ప్రాముఖ్యత, మహిళా భద్రతా చట్టాలు పై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. క్విక్ రెస్పాన్స్ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులు, ఉద్యోగినులకు ప్రాథమిక ఆత్మరక్షణ నైపుణ్యాలను నేర్పించేందుకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయా లని, ప్రభావవంతమైన సమాజ అవగాహన కార్యక్రమాల ద్వారా మహిళ లపై జరిగే అరాచకాలను అరికట్టి, సమాజంలో సానుకూల సామాజిక మార్పును తీసుకురావడమే ధ్యేయం కావాలి అని తెలిపారు. ఈ సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ దుర్గా, భరోసా సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంపై హర్షం



**మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, (ప్రజాజ్యోతి) :** దుబ్బాక చేనేత వస్త్రాల ఎగుమతులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు పద్మశాలి సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్ తెలిపారు. చేనేత వస్త్రాల ఎగుమతుల కోసం ఆహర్నిశలు పాటుపడిన దుబ్బాక చేనేత సహకార సంఘం అధ్యక్షుడు అంకం మదు ను శనివారం మిరుదొడ్డిలో పద్మశాలి సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులు తయారుచేసిన దుబ్బాక చేనేత వస్త్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందన్నారు. అలాగే చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు గడ్డం మధు, న్యాలపల్లి చంద్రమౌళి, కారంపూడి లచ్చయ్య, సుతారి వెంకటయ్య, ఆడెపు కుమార్, కొండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి కృషి చేస్తాయి






**నంగునూరుసెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి):** "చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి.. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉంది. వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జిల్లా, రాష్ట్ర స్థాయిలో సత్తా చాటుతారు అని నంగునూరు సర్పంచి మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) కబడ్డీ పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథులు అన్నారు.

నంగునూరులో శుక్రవారం నాడు ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఎస్‌జీఎఫ్ మండల కార్యదర్శి గందె రాజమౌళి ఆధ్వర్యంలో పోటీలు జరిగాయి.

నంగునూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ కార్యక్రమంలో గ్రామ సర్పంచి సనాదుల బాల పోచయ్య, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఉప సర్పంచి కోల శ్రీధర్ గౌడ్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ గాడిపల్లి వెంకటలక్ష్మి, పోటీల బహుమతులకు విరాళం అందించిన పీఆర్టీయూ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు ఎర్ర పార్థసారథి, నంగునూరు ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు.

**క్రీడా ప్రతిభను వెలికితీయాలి :** ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. గెలుపే లక్ష్యంగా కాకుండా క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొనడం ముఖ్యమన్నారు. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని మరింత పట్టుదలతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు క్రీడల్లో మరిన్ని అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని కోరారు.

**విజేతలకు బహుమతులు :** రోజంతా ఉత్సాహంగా సాగిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు శుక్రవారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించి నంగునూరు మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శారీరక విద్యా ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

**మండల స్థాయి క్రీడల్లో విద్యార్థుల సత్తాలి :** కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖోలో పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు

పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన నంగునూరు మండల స్థాయి క్రీడా పోటీల్లో వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారు. కబడ్డీ, వాలీబాల్, ఖో-ఖో క్రీడల్లో జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. శుక్రవారం నంగునూరులో నిర్వహించిన కబడ్డీ పోటీలతో మండల స్థాయి ఎస్జీఎఫ్ క్రీడలు ముగిశాయి. ఈ నెల ఒక్కో క్రీడను ఒక రోజు చొప్పున మూడు రోజులు నిర్వహించారు. ఈ నెల ఒకటవ తేదీని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలో ఖోఖో క్రీడా పోటీలను నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మగ్దుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్ ఖోఖో పోటీలను ప్రారంభించారు. ఈ నెల రెండవ తేదీన వాలీబాల్ పోటీలను నర్మేట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రారంభించారు. ఈ నెల మూడవ తేదీన జరగవలసిన మండల స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు వర్షం కారణంగా వాయిదా పడ్డాయి. తిరిగి ఈ పోటీలను శుక్రవారం నంగునూరులో నిర్వహించారు. అన్ని విభాగాల్లో కలిపి ఖోఖో పోటీలో 33 జట్లు, వాలీ బాల్ పోటీలో 28 జట్లు, కబడ్డీ పోటీలో 33 జట్లు పాల్గొన్నాయి. మండల క్రీడా సమాఖ్య కార్యదర్శి, నంగునూరు ఉన్నత పాఠశాల శారీరక విద్యా సంచాలకుడు(ఫిజికల్ డైరెక్టర్- పీడీ) గందె రాజమౌళి ఆధ్వర్యంలో పీడీలు లలితాభవాని(పాలమాకుల), దర్శనాల రాజ్ కుమార్(గట్లమల్యాల), భాగ్యలక్ష్మి (నర్మెట) జ్యోతి(రాజగోపాలపేట), శారీరక విద్యా ఉపాధ్యాయులు(ఫిజికల్ విద్యా ఉపాధ్యాయులు- పీఈటీలు) తడకంటి రాజు(మగ్దుంపూర్), నరేశ్(టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి), కట్ట రమేశ్(బద్దిపడగ), శారద(కేజీబీవీ నర్మెట) ఈ క్రీడలను నిర్వహించారు. క్రీడలను పలు పాఠశాలల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నాయి.

**జూనియర్ విభాగం : కబడ్డీలో..**

బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించింది. బాలికల విభాగంలో మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

**వాలీబాల్ :** బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ద్వితీయ స్థానం పొందాయి.

**ఖో-ఖో :** బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నంగునూరు ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం దక్కించుకున్నాయి.

**సీనియర్ విభాగం :**

**కబడ్డీ:** బాలుర విభాగంలో నంగునూరు ఉన్నత ప్రథమ స్థానం, టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో కేజీబీవీ నర్మెట ప్రథమ స్థానం, రాజగోపాల్‌పేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

**వాలీబాల్ :** బాలుర విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, రాజగోపాలపేట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో నర్మెట ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం పొందాయి.

ఖో-ఖో: బాలుర విభాగంలో గట్ల మల్యాల ఉన్నత పాఠశాల ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం సాధించాయి. బాలికల విభాగంలో టీఎస్ఎంఎస్ అక్కెనపల్లి ప్రథమ స్థానం, నర్మెట ఉన్నత ద్వితీయ స్థానం పొందింది. మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు, జట్లకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే తత్వం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని, మండల స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

# సిద్దాపూర్‌లో నూతన ఎస్సీ భవనం ప్రారంభం




సిద్ధాపూర్ సర్పంచ్ బాసు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి

**కొత్తూరు సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** ప్రజాసేవకే తమ మొదటి ప్రాధాన్యమని, గ్రామాభి వృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని సిద్ధాపూర్ గ్రామ సర్పంచ్ బాసు నాయక్ స్పష్టం చేశారు. కొత్తూరు మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను శనివారం ఆయన వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి,సర్పంచ్ బాసు నాయక్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు, ముఖ్యంగా ఎస్సీ వర్గాల ప్రజలు తమ శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామ ప్రజల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దొబ్బల యాదయ్య,వార్డు సభ్యులు ఖయ్యూం ఖాన్, పిప్పల్ల గణేష్,కిషన్ నాయక్, బ్యాగరి మల్లేష్,వెంకట్ నాయక్,గుండమ్మని నరసింహ,మాజీ ఎంపీటీసీ రాశుల జంగయ్య,గ్రామ పెద్దలు ఎర్రోళ్ల జంగయ్య, పాషా, దొబ్బల పెద్ద మైసయ్య, గుండమ్మని కుమార్, కమ్మరి జనార్ధన్ చారి,మోడీ మల్లేష్, దొబ్బల భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పెట్టే దమ్ము లేదా?

- సీఎం పదవినీ నామినేట్ చేసుకోండి
- బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్‌రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి):** ఎన్నికలు నిర్వహించే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, సొసైటీ పదవులను నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసినట్టే ఎంపీటీసీ, జెడ్పీటీసీ పదవులను కూడా నామినేట్ చేసుకోవాలని రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. మరో రెండున్నరేళ్లలో ఐదేళ్ల పదవీకాలం పూర్తవుతుందని, అప్పటివరకు ఎన్నికలు పెట్టకుండా చివరికి సీఎం పదవిని కూడా నామినేషన్ పద్ధతిలోనే పెట్టుకోవాలని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని విమర్శించారు. పార్టీ గుర్తుపై ఎన్నికలకు వెళ్తే ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరిస్తారనే భయంతోనే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభుత్వం వాయిదా వేస్తోందని ఆరోపించారు.

**నామినేషన్లతోనే పదవుల పందేరమా? :** సొసైటీ పదవులను నామినేటెడ్ పద్ధతిలో ఇచ్చుకున్న ప్రభుత్వం ఇదే విధానాన్ని ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు కూడా కొనసాగించుకోవచ్చని వైభవ్‌రెడ్డి అన్నారు. ప్రజల ఓటుతో గెలవాల్సిన పదవులను నామినేషన్లతో భర్తీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

**ప్రజా తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేదా? :** సర్పంచ్ ఎన్నికలను సైతం నిర్ణీత సమయంలో నిర్వహించకుండా ఏడాది ఆలస్యం చేశారని ఆయన విమర్శించారు. ప్రజల తీర్పును ఎదుర్కొనే ధైర్యం లేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థలకు వెంటనే ఎన్నికలు నిర్వహించి ప్రజలకు తమ ప్రతినిధులను ఎన్నుకునే రాజ్యాంగబద్ధమైన హక్కును కల్పించాలని డిమాండ్ చేశారు. "ప్రజల్లోకి వెళ్లి ఓట్లు అడిగే ధైర్యం లేని కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలంటే ఎందుకంత భయం?" అని వైభవ్ రెడ్డి ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జయసింహారెడ్డి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ భూమికి కాపలా కాస్తున్న గురునానక్ కళాశాల..?

- అధికారులకు పని తప్పిస్తున్న గురునానక్ యాజమాన్యం.!
- సర్కార్ భూమి అని గుర్తించిన ఆగని అక్రమ నిర్మాణాలు...
- అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దాంగా సర్కార్ భూమి కబ్జాలు.?
- ఓయూ జేపీసీ నాయకుడు జోగు నరేందర్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** గురునానక్ కళాశాల యాజమాన్యం సర్కార్ భూమిని ఆక్రమించిందనే ఆరోపణలు ప్రజలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సుమారు ఐదెకరాల సర్కార్ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు వెలువెత్తాయి. గతంలో రెవెన్యూ అధికారిని అప్పటి ఆర్ఐ పుష్పలత, పోలీస్ సిబ్బందితో కలిసి, గురునానక్ కళాశాల ఆవరణలో సర్కారు భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించి సూచిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే అధికారులు ఏర్పాటు చేసిన బోర్డును మరుసటి రోజే కనిపించకుండా పోవడంతో పలు అనుమానాలకు దారితీసింది.

**సర్కార్ భూమి అని గుర్తించిన ఆగని అక్రమ నిర్మాణాలు...** వరుస సర్కార్ రావడంతో గతంలో గుర్తించిన సర్కారు భూమిలో కళాశాల యాజమాన్యం నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆరోపణలు రావడంతో, ఓయూ జేపీసీ నాయకుడు జోగు నరేందర్ అభ్యంతరం వ్యక్తం చేసి, పనులను అడ్డుకున్నారు. రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు మాయమైన ఘటనపై, అలాగే సర్కార్ భూమిలో తిరిగి నిర్మాణాలు చేపట్టడం పై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సర్కార్ భూమిని పరిరక్షించడంతో పాటు ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని, జోగు నరేందర్ సర్కార్ ను డిమాండ్ చేశారు.



# ఎస్ఐఆర్ రెండో దశపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశం

చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12 :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాదవ్ దారాసింగ్ అధ్యక్షతన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రెండో దశ కార్యక్రమంపై ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించి,విశ్లేషణకు సంబంధించిన నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా సంబంధిత అధికారుల ఎదుట హాజరై తమ చిరునామాకు సంబంధించిన పన్నెండు రకాల ఆధారాల్లో ఏవైనా రెండు ఆధారాలను సమర్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సమావేశంలో పేర్కొన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రెండో దశ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సమావేశని నిర్వహించారు.

# వాలీబాల్‌లో శివారెడ్డిపేట గురుకుల విద్యార్థుల జోరు!




జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానం..
జిల్లా స్థాయికి ముగ్గురు ఎంపిక

**వికారాబాద్. సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్: శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాల విద్యార్థులు క్రీడా రంగంలో తమ ప్రతిభను చాటుకున్నారు. వికారాబాద్ జోనల్ స్థాయి అండర్--17 బాలుర వాలీబాల్ టోర్నమెంట్‌లో అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆటలో ప్రతి మ్యాచ్‌లోనూ ఉత్సాహంగా పోరాడిన విద్యార్థులు ప్రత్యర్థి జట్లకు గట్టి పోటీ ఇచ్చి సత్తా చాటారు. జోనల్ స్థాయిలో రాణించిన శివారెడ్డిపెట్ గురుకుల పాఠశాల జట్టుకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అదేవిధంగా జోనల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఎస్. వినోద్ (9వ తరగతి), అభిరామ్ (1వ ఎంపీసీ), అరవింద్ (1వ ఎంపీసీ) లు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తోటి విద్యార్థులు అభినందించారు. జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి శివారెడ్డిపేట్ గురుకుల పాఠశాలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణిస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

# కాలువ పూడ్చి.. ప్లాట్లు ఏర్పాటు.?



- బొంతపల్లి కుంట రాచకాలువపై సిపిఐ ఆందోళన
- పాతకాలువను పూడ్చి కొత్త కాలువ నిర్మాణం.?
- కాల్వ పూడ్చివేతపై అధికారులు అనుమతి ఇచ్చారా.?
- అధికారులు అక్రమ వెంచర్ పై సమగ్ర పరిశీలన చేయాలి.?
- సిపిఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** బొంతపల్లి కుంటకు సంబంధించిన రాచకాలువ విషయంలో జరుగుతున్న పనులపై సిపిఐ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. కుంట నుంచి నీటి ప్రవాహానికి ఉపయోగపడు తున్న పాత కాలువను పూడ్చివేసి, దాని స్థానంలో కొత్త కాలువను ఏర్పాటు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారని సిపిఐ పేర్కొంది.

**కాలువ పూడ్చి.. ప్లాట్లు ఏర్పాటు.? :**

బొంతపల్లి కుంటకు వచ్చే కాలువ ప్రాంతంలో వెంచర్ పనులు జరుగుతున్నాయని, ప్లాట్ల గుర్తింపు కోసం కడీలు పాతినట్లు స్థానికులు చెబుతున్నారని సిపిఐ దృష్టికి మండల కార్యదర్శి సురేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలోని బొంతపల్లి కుంటకు వచ్చే రాచకాలువను పూడ్చివేయడం, కొత్త కాలువ ఏర్పాటు చేయడం, వెంచర్ పనులకు మధ్య ఏమైనా సంబంధం ఉందా అనే అంశంపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించాలని సిపిఐ కోరిందన్నారు.

ఈ సందర్భంగా సిపిఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ మాట్లాడుతూ.. రాచకాలువల విషయంలో ఎలాంటి మార్పులు చేపట్టినా నీటి సహజ ప్రవాహానికి ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.


**ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న రియల్ దంద బకాసుర్లు... :**

పాత కాలువను ఎందుకు పూడ్చివేశారు, కొత్త కాలువ నిర్మాణానికి సంబంధిత శాఖల అనుమతులు ఉన్నాయా, వెంచర్‌కు లేఅవుట్ అనుమతులు ఉన్నాయా, రాచకాలువ హద్దులు ఎలా నిర్ణయించారనే అంశాలను అధికారులు పరిశీలించాలని కోరారు.

రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి రాచకాలువ రికార్డులు, హద్దులు, నీటి ప్రవాహ మార్గం, కొత్త కాలువ నిర్మాణం, వెంచర్ అనుమతులను పరిశీలించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఎవరిపైనా ఆరోపణలు చేయడం తమ ఉద్దేశం కాదని, వాస్తవాలు అధికారిక పరిశీలన ద్వారా వెలుగులోకి రావాలని సిపిఐ స్పష్టం చేసింది. నీటి ప్రవాహానికి భవిష్యత్తులో ఇబ్బందులు కలగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కావలి సురేష్ కోరారు.

# "క్యూర్-2026" బిల్లు.. చరిత్రలో నిలిచిపోతుంది.!

- బిల్లులోని అంశాలన్నీ పకడ్బందీగా అమలయ్యేలా చూడాలి...ఎమ్మెల్యే మల్‌రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యం - హైదరాబాద్‌కు శాపంగా గత ప్రభుత్వ పదేళ్ల పాలన...
- దల్లాస్, లండన్ అంటూ అరచేతిలో వైకుంఠం.! - రాష్ట్ర జనాభాలో సగం హైదరాబాద్ రంగారెడ్డిలోనే..
- సమన్వయ కమిటీ నెలరోజులకోసారి పర్యవేక్షించాల్సిన అవసరముంది... - ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...
- క్యూర్ బిల్లుపై శాసనసభావేదికగా చర్చలో మాట్లాడిన ఎమ్మెల్యే...



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌ను లండన్, డల్లాస్ చేస్తామని అరచేతిలో వైకుంఠం చూపించా రని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ నగరం కోసం డెబ్బైఏళ్లలో ఎవరూ ఆలోచించని రీతిలో... ఎంతో దూరదృష్టితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యూర్ బిల్లు తెచ్చారని ఆయన చెప్పారు. కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లుపై శాసనసభలో జరిగిన చర్చలో భాగంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడారు.

**ఇప్పటికే పదిరెట్ల జనాభా పెరిగింది... :** డెబ్బై ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరం కోసం చట్టం చేసిన నాటికి, ఇప్పటికే పదిరెట్ల జనాభా పెరిగిందని.... తెలంగాణ జనాభాలో సగం మంది హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనే నివాసం ఉంటున్నారని ఆయన చెప్పారు. మారిన పరిస్థితులకనుగుణంగా ప్రజలకు సమగ్ర పరిపాలన అందించే లక్ష్యంతో సీఎం రేవంత్ తెచ్చిన ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేస్తే... నగర చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. నగరం నలువైపులా విస్తరిస్తున్న తరుణంలో జీహెచ్ఎంసీని మూడు మున్సిపల్ కార్పొరేషన్లుగా ప్రభుత్వం ఏర్పాటు చేయటం గొప్పనిర్ణయంగా మల్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్ల పాటు బీఆర్ఎస్ నాయకులు మాటలు చెప్పటానికే సరిపోయిందని... వారిలాగా కాకుండా తీసుకున్న ప్రతీనిర్ణయాన్ని పకడ్బందీగా అమలుచేయాల్సిన అవసరముందన్నారు.

**ప్రతీనెలా సమన్వయకమిటీ పర్యవేక్షించాలి....:** జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, హైడ్రాలు సమన్వయంతో పనిచేస్తేనే సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉండదన్న మల్‌రెడ్డి... బిల్లులో పేర్కొన్నట్టుగా మూడ్నెళ్లకోసారి కాకుండా ప్రతీనెలా సమన్వయకమిటీ పర్యవేక్షిస్తే ఉత్తమమని సూచించారు. నిర్దేశించుకున్న సమన్వయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారయంత్రాం గాన్ని నడిపించాలని చెప్పారు. ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు ఈ బిల్లులోని అంశాన్నీ పూర్తిస్థాయిలో అమలైతే నగరవాసులు కాంగ్రెస్ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉంటారని ఎమ్మెల్యే రంగారెడ్డి చెప్పారు.

# మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే కాలే యాదయ్య
- చంద్రారెడ్డి నగర్ టీచర్స్ కాలనీ లో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**చేవెళ్ల, సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి) :** మున్సిపల్ వార్డుల పరిధిలోని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చేవెళ్ల పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని చంద్రారెడ్డినగర్, టీచర్స్ కాలనీల్లో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాముగౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణంతో ఆయా కాలనీల్లో రాకపోకల సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల పరిధిలో అవసరమైన చోట మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి నాయకులు జనార్దన్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, తాళ్లపల్లి నర్సింలు, ధవల్గారి గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, మధుసూదన్ గుప్తా, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కార్తీక్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బక్కారెడ్డి రవీందర్ రెడ్డి, పరిన్ ఖదీర్ పాషా, చాన్ పాషా, లావణ్య శంకర్, మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని, మాజీ ఎంపిటిసి ఎల్లన్న, పలుగుట్ట అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మద్దెల చింటూ, రామ్ రెడ్డి, బుర్ల మహేష్, రాఘవ్ గౌడ్, యాదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ ఏ. చంద్రప్రియ




**మోమిన్ పేట సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట మండల పరిధిలోని మొరంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలను మన చంద్ర ఫౌండేషన్ చైర్మన్, మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ కుమార్తె డాక్టర్ ఏ. చంద్రప్రియ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మంగళికుంట్ల సరళమ్మ కుటుంబాన్ని, ముస్తాక్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న బెల్లన్నగారి భూపతిరెడ్డి కుటుంబాన్ని, పట్లోళ్ల నరసింహారెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యం కల్పిస్తూ, అవసరమైన సమయంలో అండగా ఉంటామని డాక్టర్ ఏ. చంద్రప్రియ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, బుధారపు బుచ్చిరెడ్డి, పులి గరి వెంకటయ్య పట్లొళ్ళ కృష్ణారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌లో 315 కేసుల పరిష్కారం




**పరిగి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** పరిగి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ కమిటీ చైర్‌పర్సన్ నాగుల శిల్పా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల కేసులను ఇరుపక్షాల పరస్పర అంగీకారంతో పరిష్కరించారు. కార్యక్రమంలో క్రిమినల్ రాజీ కేసులు 51, సీసీ కేసులు 64, మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు 197, సివిల్ కేసు 1, ఎన్ఐ చట్టం కింద 2 కేసులు కలిపి మొత్తం 315 కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.భక్తకుమార్, ప్రధాన కార్యదర్శి ఈ. రాజేందర్ గౌడ్, ఏజీపీ బలముకుందం, న్యాయవాదులు ఎన్.శ్రీనివాస్ యాదవ్, వెంకట్రాములు, దామోదర్‌రెడ్డి, ఇబ్రహీం ఖాన్, రాము యాదవ్, గౌస్, శ్రీశైలం, ఎం. శ్రీనివాస్, డీఎల్ఎస్ మోహన్‌తో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేడు ఈ గ్రామాలలో విద్యుత్ కట్

**ధారూర్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోనీ నాగసముందర్ 33/11కేవీ సబ్ స్టేషన్‌లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడునుందని మండల విద్యుత్ ట్రాన్స్కో ఏఈ వేణుగోపాల్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 33 కెవి లైన్ సిటిఎస్ చేంజ్ కారణంగా ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యానం 1 గంట వరకు సబ్ స్టేషన్ పరిధిలోని గట్టేపల్లి, రుద్రారం, నాగసమందర్ గ్రామాలలో విద్యుత్ సరఫరా నిపివేయనున్నామని అన్నారు. ముఖ్యంగా రైతులు, గ్రామాల విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# 16 నుంచి 25వ సిఐఐ ఇంధన సామర్థ్య సదస్సు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :** కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సిఐఐ) ఆధ్వర్యంలో 25వ ఇంధన సామర్థ్య సదస్సు సెప్టెంబర్ 16–18 తేదీల్లో హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్(హెచ్ఐసిసి) లో నిర్వహించనున్నట్లు సిఐఐ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఐఐ–సోహ్రాబ్జీ గోద్రెజ్ గ్రీన్ బిజినెస్ సెంటర్(సిఐఐ–జిబిసి) నిర్వహిస్తున్న ఈ సదస్సుకు 3,500 మందికి పైగా ప్రతినిధులు, 150 మందికి పైగా వక్తలు హాజరుకానున్నట్లు చెప్పారు. 'శక్తి సామర్థ్యం, స్వచ్ఛమైన సాంకేతికతలు, సుస్థిర పద్ధతులతో నికర సున్నా ఆర్థిక వ్యవస్థకు పరివర్తనను వేగవంతం చేయడం' ఇతివృత్తంగా 20కి పైగా పరిశ్రమ రంగాలపై చర్చలు జరగనున్నాయి. ఇందులో 22వ సిఐఐ పవర్ ప్లాంట్ సదస్సు, 20వ సిఐఐ పేపర్‌టెక్, 1వ సిఐఐ–జిఇసి క్లీన్‌టెక్ నెక్సస్ నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే సుస్థిర ఇంధన పద్ధతుల్లో ప్రతిభ చూపిన 300కుపైగా కంపెనీలు, వ్యక్తులకు 27వ సిఐఐ జాతీయ శక్తి నిర్వహణ శ్రేష్ఠతా పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. 110కు పైగా ఎగ్జిబిటర్లు అత్యాధునిక సాంకేతికతలు, పరిష్కారాలను ప్రదర్శించనున్నట్లు చెప్పారు.

# హైదరాబాద్‌లో టయోటా హైలక్స్ బూట్ క్యాంప్




**హైదరాబాద్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) :** టయోటా ఆధ్వర్యంలో మోయినాబాద్‌లో 'ఆల్ న్యూ టయోటా హైలక్స్ బూట్ క్యాంప్'ను నిర్వహించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహన ప్రియులకు హైలక్స్ పవర్, స్థిరత్వం, ఆఫ్‌రోడ్ సామర్థ్యాలను స్వయంగా అనుభవించే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణకు చెందిన హర్ష టయోటా, మోదీ టయోటా, ఫార్చ్యూన్ టయోటా, హెడ్‌వే టయోటా డీలర్‌షిప్‌లు పాల్గొన్నాయి. హైదరాబాద్, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన వాహన ప్రియులు ప్రత్యేకంగా రూపొందించిన ఆఫ్‌రోడ్ ట్రాక్‌పై హైలక్స్ పనితీరు, నియంత్రణ, స్థిరత్వాన్ని పరీక్షించినట్లు తెలిపారు. వినియోగదారుల కోసం ఈ బూట్ క్యాంప్ సెప్టెంబర్ 12 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో "పోషణ మాసం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి )
ఐ.సి.డి.ఎస్, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మార్కండేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కార్పొరేటర్ తెల్ల లక్ష్మి రమేష్, సిడిపిఓ కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, కుటుంబ సభ్యులు వారు మంచి ఆహారం తీసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా తల్లి బిడ్డలు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.మహిళల్లో ఐరన్ లోపం అధిక మించేందుకు మునగ, బచ్చలి, ఆకుకూరలు, పల్లీలు బెల్లం



వంటివి తీసుకోవాలని తెలిపారు. సీజన్లో లభించే పండ్లు, తాజా కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వారి బరువు, ఎత్తు పరీక్షించుకోవాలని తెలిపారు. బరువు తక్కువగా ఉండే పిల్లల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక బాలామృతం పంపిణీ చేస్తారని తెలిపారు.నెలలు నిండిన గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిడిపిఓ కవిత వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువగా మేలు జరిగే ఆహారాలను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటలక్ష్మి , అంగన్వాడి టీచర్ శ్రీలత, రమణ, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం..

కొడిమ్యాల,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి):
గ్రామాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ కొడిమ్యాల గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో, వీబీ–జీరాంజీ నిధులతో 13వ వార్డులో రూ.8 లక్షలతో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి, 11వ వార్డులో రూ.3 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన





హామీలను దశలవారీగా నెరవేరుస్తూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, బోగ గౌతమి రవి, నార్ల శ్రీజ సాయి, మహేందర్, నాయకులు వినోద్‌రెడ్డి, నాగార్జున, యాది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య ?

ఎండపల్లి, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి
అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎండపల్లి మండలం గుల్లకోట లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన, సింహాచలం జగన్ (48) ఇంటి, వ్యక్తిగత అవసరాల కోసం పలువురి వద్ద అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపానికి గురై గురువారం ఇంట్లో స్లాబ్ పిల్లర్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య పల్లవి ఇచ్చిన ఫిర్యాదు





మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై పి.ఉదయ్‌కుమార్ తెలిపారు.

## పోషణ మాసాల ఉత్సవాలు ...

రాయికల్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)
పోషణ మాసోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం రోజున రాయికల్ పట్టణంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషక ఆహారాల గురించి, చిన్న పిల్లలు తీసుకోవలసిన సమతుల్య ఆహారం మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు



కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, అంగన్వాడి టీచర్ బొంగోని సింధూరి, సుమలత, పుష్పలత, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ మానవత్వం,

ఎండపల్లి, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి,
ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన ఎండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గుల్లకోట గ్రామ మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ మరణంలోనూ మానవత్వాన్ని చాటుకున్నారు. తాను మరణించినా.తన నేత్రాలతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నేత్రదానం చేశారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో జగన్ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. ఫోరెన్సిక్ వైద్యుడు శ్రీనివాస్, టెక్నీషియన్ బాలరాజు ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి ఆసుపత్రికి తరలించారు. జీవించి ఉన్న సమయంలో పలువురికి ఉపయోగపడిన జగన్.. మరణానంతరం కూడా తన నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి చూపునివ్వనున్నారు. దీంతో జీవించి ఉన్నప్పుడే



కాకుండా మరణించిన తర్వాత కూడా ఇతరులకు ఉపయోగపడే వ్యక్తిగా సింహాచలం జగన్ నిలిచారని పలువురు పేర్కొన్నారు.

## ఖేలో ఇండియాలో పతకాలు సాధించాలి.

- తెలంగాణను నంబర్ వన్ గా నిలవాలి
- "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి
- ముగిసిన రాష్ట్రస్థాయి యోగా పోటీలు

కరీంనగర్ టౌన్ , సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి )
వచ్చే డిసెంబర్లో తెలంగాణలో జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో యోగా క్రీడాకారులు ఎక్కువ పథకాలు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో జరిగిన 17వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్






జూనియర్ బాలబాలికల యోగా పోటీల ముగింపు కార్యక్రమానికి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. స్వతహాగా క్రీడాకారుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని దానిలో భాగంగా ప్రతిష్టాత్మక కేసులో ఇండియా పోటీలకు మన రాష్ట్రం ఆతిథ్యమిస్తుంది అన్నారు. యోగాతో పాటు మిగతా క్రీడలో రాణించి తెలంగాణను నంబర్ వన్ గా నిలపాలన్నారు. యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు పరిచయం అయిందని రానున్న ప్రపంచ స్థాయి యోగా పోటీల్లో భారతదేశానికి తిరుగు లేదన్నారు. విద్యార్థి దశ నుంచి తమకు అభిరుచి ఉన్న క్రీడల్లో ప్రణాళిక బద్ధంగా నిత్య సాధన చేస్తేనే ఉన్నత స్థాయికి ఎదుగుతార న్నారు. కేవలం పాఠ్యాంశాల కే పరిమితం కాకుండా క్రీడల్లో భాగస్వాములు అయితే రిజర్వేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రత్యేకించి సీబీఎస్ఈ లో అదనపు సబ్జెక్టుగా యోగాను ఎంపిక చేసుకునే అవకాశము ఉందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని తమ సాధించిన ప్రతిభను విశ్లేషించుకుని క్రీడాకారులు ముందుకెళ్లాలన్నారు. చదువులతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు ఆల్ ఫోర్స్ ఆతిథ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ యోగాకు చిరునామాగా కరీంనగర్ నిలవడం ఆనందంగా ఉందన్నారు. గతంతో పోలిస్తే నేడు క్రీడల్లో సదుపాయాలు మెరుగయ్యాయని, ప్రతిభ ఉన్న ఆటగాడికి ప్రోత్సహించేందుకు ఎంతో మంది దాతలు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. వివిధ జిల్లాలోని విచ్చేసిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు అల్ఫోర్స్ వేదికగా నిలవడం, అందుకు అనుగుణంగా చక్కటి భోజన వసతి సౌకర్యం కల్పించడం అభినందనీయ మన్నారు. ఇక్కడ క్రీడాకారులు సాధించిన స్ఫూర్తితో జాతీయస్థాయి యోగాలో రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఘనంగా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించిన కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ ను ఆయన అభినందించారు. గతంతో పోలిస్తే యోగాలో క్రీడాకారుల్లో నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందిందని అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యమే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేయాలన్నారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన వెయ్యి మంది క్రీడాకారులతో చక్కటి యోగా పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. వరుసగా 17వ సారి కరీంనగర్ ఛాంపియన్గా నిలవడం ఇక్కడి క్రీడా ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా శిక్షణ పొందాలని అన్నారు

కరీంనగర్ జిల్లా క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచి వరుసగా 17వ సారి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం విశేషం. సెకండ్ ఓవరాల్ చంపియన్షిప్ గా రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలో సంయుక్తంగా సాధించగా, మూడో స్థానంలో నిజామాబాద్ జిల్లా నిలిచింది. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అతిథులు ట్రోఫీలతో పాటు వ్యక్తిగత మెడల్స్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జాతీయస్థాయి పోటీలో పతకం సాధించిన దీపక్, ఫెడరేషన్ బాధ్యుడైన మనోజ్ కుమార్ ను అతిథులు ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి. జనార్దన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు టి. రమేష్ రెడ్డి, కన్న కృష్ణ, రాష్ట్ర యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి కమలాకర్, జిల్లా యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ, మనోజ్, స్వరూపాచారీ, గంగాధర్, కిష్టయ్య, మల్లేశ్వరీ, ఆనంద్ కిషోర్ & వీణావాణి, పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

### మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,సెప్టెంబర్,12:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వేములవాడ పట్టణ ప్రజలకు మున్సిపల్ పాలకవర్గం తరపున, గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఆయన కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులకే ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత



ఈ సంవత్సరం తొలిసారిగా మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నట్లు చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ మన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు తూమ్ మధు, కొండ రాజశేఖర్, తోట రాజు, కొక్కుల బాలకృష్ణ, మైలారం శ్రీనివాస్, ఎలా శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు
కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇల్లు లేని పేదోడికి అండగా ముక్తి ఆశ్రమం..

### కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్ నిర్మించిన ముక్తి ఆశ్రమ్‌లోనే..


ముత్తారం,సెప్టెంబర్,12 (ప్రజా జ్యోతి)
అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది.అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి.మంథని నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు పేదకుటుంబ సభ్యులు చనిపోతే అద్దె ఇంట్లో ఉంచలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు.ఈ మేరకు ముత్తారం మండల కేంద్రానికి చెందిన



పట్టణానికి బొల్లం మల్లయ్య గోదావరిఖనిలో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు.ఈ క్రమంలో మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు.దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. శనివారం మల్లయ్య కుటుంబసభ్యులను మాజీ వైస్ ఎంపీపీ, ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని,పేదోడి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ పుట్ట మదన్న నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు రవీందర్ రావు తెలిపారు.అనంతరం బొల్లం మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి పేద కుటుంబాలకు ముక్తి ఆశ్రమ ఏర్పాటుచేసిన పుట్ట మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ముత్తారం మండల బీసీసెల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,ముత్తారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రాగుల రవీందర్,సీనియర్ నాయకులు రాగుల రాజేశం పలువు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ.. గాదె గుణసాగర్

వీణవంక, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)
వినాయక చవితి సందర్భంగా పీఓపీ విగ్రహాలకు, రసాయన రంగులకు దూరంగా ఉండి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ కోరారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు.పీఓపీ విగ్రహాలు, రసాయన రంగుల వల్ల నీటి వనరులు కలుషితమై జలచరాలకు, పర్యావరణానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా ప్రకృతికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.వినాయక మండపాల నిర్వాహకులు, యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర వ్యర్థాలను నీటిలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. “మట్టితో వినాయకుడిని ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం” అనే సందేశంతో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని గాదె గుణసాగర్ పిలుపునిచ్చారు



## విద్యుత్ కోతలు, లోఓల్టేజీతో రైతుల అవస్థలు

### సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న వేళ విద్యుత్ సమస్య మరింత ఇబ్బంది

ముస్తాబాద్, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ):
సకాలంలో వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్న సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని బదనకల్ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించిన గుడ్ మార్నింగ్ బదనకల్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చిగురు నరేష్, వార్డు సభ్యుడు వెంకట్‌రెడ్డి రైతులతో కలిసి విద్యుత్, యూరియా సమస్యలపై చర్చించారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా కావడం లేదని, మూడు దశల విద్యుత్ ఇస్తామని చెప్పినప్పటికీ తరచూ రెండు, మూడు గంటల పాటు కోతలు విధిస్తున్నారని రైతులు తెలిపారు. దీనికితోడు లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో వ్యవసాయ మోటార్లు తరచూ కాలిపోతున్నాయని,

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు


వేములవాడ,సెప్టెంబర్,12:ప్రజాజ్యోతి.
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రానున్న వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు



ముమ్మరం చేశారు. నిమజ్జన సమయంలో వినాయక విగ్రహాలు చెరువులో పూర్తిగా నిమజ్జనం అయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చెరువులో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను క్రేన్ సహాయంతో తొలగించే పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువును శుభ్రం చేసి, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని చైర్మన్ తెలిపారు.

## మిడ్ మానేరు నుండి సాగునీరు విదుడల చేయాలి సిద్ధం వేణు

ఇల్లంతకుంటసెప్టెంబర్12(ప్రజా జ్యోతి)
సాగునీటి కోసం రైతులు నెల రోజులుగా ఆందోళనలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు ఆరోపించారు. శనివారం రోజు ఇల్లంతకుంట మండలం పొత్తూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో సిద్ధం వేణు మాట్లాడుతూ.. కందికట్కూరు, వంతడుపుల, వల్లంపట్ల, కృష్ణారావుపల్లె, రంగంపేట, గాలిపెల్లి, తాళ్లపెల్లి, పొత్తూరు తదితర గ్రామాల రైతులు సాగునీటి కోసం రోజూ ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు సాగునీరు అందక ఎండిపోతుండటంతో రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యమానేరు ప్రాజెక్టులో నీటి నిల్వ ఉన్నప్పటికీ అనంతగిరి రిజర్వాయర్‌కు నీటిని ఎందుకు పంపింగ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఎల్నినో ప్రభావాన్ని సాకుగా చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతోందని అన్నారు.ఒకవైపు సాగునీరు అందక పంటలు ఎండిపోతుండగా, మరోవైపు వ్యవసాయానికి కనీసం ఎనిమిది గంటలు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. యూరియా కొరత, కరెంటు కోతలు, సాగునీటి సమస్యలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు మధ్యమానేరు ప్రాజెక్టు నుంచి సోమవారంలోగా కుడికాల్వకు నీటిని విడుదల చేయకుంటే మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో మంగళవారం వేలాది మంది రైతులతో కలిసి చలో మధ్యమానేరు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే కుడికాల్వ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసేందుకు రైతులతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు. కుడికాల్వకు నీరు అందక సుమారు 8 వేల ఎకరాల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల



సమస్యలను పట్టించుకోవడం లేదని, రైతులు సాగునీటి కోసం రోజుకో గ్రామంలో ధర్నాలు చేస్తున్నా ఎమ్మెల్యేకు ఎందుకు కనికరం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే మధ్యమానేరు కుడికాల్వకు, ఎంఎంఆర్ కిందిభాగానికి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. రైతుల ఉసురు పోసుకుంటే ప్రభుత్వ పతనం ఖాయమని,రైతులను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండుటెండల్లోనూ చెరువులు మత్తడులు దుంకేలా సాగునీరు అందించిన చరిత్ర ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని,రైతుభీమా ప్రీమియం చెల్లింపులపైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు శేఖర్, నాయకులు ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, రొండ్ల కరుణాకర్ రెడ్డి, పట్నం మహేందర్, గుంటి మధు, ఆకుల మహేందర్, ఆకుల అనిల్ కుమార్, తోడేటి సతీష్, దయ్యాల చంద్రమౌళి, గుంటి మల్లేశం, ఒట్టే మల్లేశం, బండారి మహేష్, గుంటి నాగరాజు, కోల నాగరాజు, ఒట్టే శ్రీనివాస్, ఒట్టే అనిల్, కొలుపుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి వలసల జోరు

**- కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ నుంచి 25 కుటుంబాల చేరిక**



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామపంచాయతీ పరిధిలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. శనివారం ఖమ్మంలోని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వమని అన్నారు. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడపగడపకూ చేరుస్తున్నామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు జై.. కాంగ్రెస్‌లో చేరికలు సైతం అంటూ వలసల జోరు కొనసాగుతోందని అన్నారు.కాంగ్రెస్‌లో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రతాపనేని రఘు, మాజీ సర్పంచ్ యాదా లింగయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ మక్కా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె. మైబు, జంగాల రామారావు, చింతకాయల వెంకన్న, బండారు నాగేశ్వరరావు, దాసరి వెంకటనారాయణ, అనంతనేని మురళి, లక్ష్మణ్, జంగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో విజయవంతంగా ఉచిత పశువైద్య శిబిరం...





ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : ఖమ్మం రూరల్ మండలం రామన్నపేట పశువైద్య ఉ పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రామన్నపేటలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు వివిధ రకాల వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా 29 పశువులకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్సలు, 13 పశువులకు సాధారణ పశువైద్య సేవలు అందించగా, 10 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించారు.

ఖమ్మం రూరల్ పశువైద్యాధికారి డాక్టర్ అనంత హారిక్ పశువులకు వైద్య సేవలు అందించారు. అలాగే జిల్లా పశు వైద్యశాలలోని ఇంటర్న్‌షిప్ విద్యార్థులు జాహ్నవి, అర్జున్, అశుతోష్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, పశువైద్య సిబ్బంది, గోపాల మిత్రులు చక్రవర్తి, వెంకటేశ్వర్లు, అలీ, శ్రీను, వినయ్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు కూచిపూడి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వెంకయ్యతో పాటు పలువురు రైతులు ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

## రాజీమార్గమే.... రాజమార్గము - జిల్లా జడ్జి మారగాని శ్రీనివాస్



సత్తుపల్లి సెప్టెంబర్12(ప్రజా జ్యోతి) : రాజీమార్గమే రాజమార్గమని 6వ అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీ పడటం వలన సమయం,వ్యయం అదా అవుతాయని,తర్వాత కూడా భవిష్యత్తులో స్నేహంగా ఉండొచ్చని వివరించారు. మండలాలు లీగల్ సెల్ సత్తుపల్లి యొక్క విధులు, ఎం ఎల్ ఎస్ సి ద్వారా ఉచిత న్యాయం ఎలా పొందాలని కక్ష దారులకు వివరించారు. ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన ఉండాలని, చట్టాల గురించి వివరించారు. ఈ జాతీయలోక్ అదాలత్ ద్వారా పలు కేసులను చెక్ బౌన్స్, ఎన్ ఐ యాక్ట్, కుటుంబ సమస్యలు పరిష్కరించి నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్ కె మీరా సాహెబ్ కాసిం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.ఎస్.ఎన్ సుమబాల, ఏ.జి.పి రామచంద్రారెడ్డి, బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది,పోలీసులు ఉన్నారు.

## ఆళ్లపల్లిలో దారుణం...

**- ఛాతిపై కత్తిపోటుతో వ్యక్తి హత్య..? - కిన్నెరసాని వాగు ఒడ్డున అనుమానాస్పద మృతదేహం..! మర్డరా..?**

**- సుద్దరేవు వ్యక్తి అనుమానాస్పద మృతి - పోలీసుల దర్యాప్తు...**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/ఆళ్లపల్లి, సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలో దారుణం చోటుచేసుకుంది. మర్కోడు గ్రామ పంచాయతీ పరిధిలోని సుద్దరేవు గ్రామానికి చెందిన పూనెం రామ్ నారాయణ (50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. శనివారం మర్కోడు సమీపంలోని కిన్నెరసాని వాగు ఒడ్డున అతని మృతదేహం పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు.మృతుడు వలస గొత్తి కోయ తెగకు చెందిన వాడని, గత నాలుగేళ్లుగా సుద్దరేవు గ్రామంలోనే కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. దయ్యం పట్టిన వారికి, అనారోగ్యంతో బాధపడే వారికి మంత్రాలు, పూజలు చేసి నయం చేస్తాడని, అందుకే చుట్టుపక్కల గ్రామాల్లో అతనికి మంచి పేరు ఉందని స్థానికులు చెబుతున్నారు.అయితే మృతదేహంపై గమనించిన అనవాళ్లు అనుమానాలకు తావిస్తున్నాయి. మృతుడి ఛాతిపై కత్తితో బలంగా పొడిచిన గాయం స్పష్టంగా కనిపిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ఇది సహజ మరణం కాదని, ఎవరో హత్య చేసి వాగు ఒడ్డున పడేసి వెళ్లారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఘటనపై సమాచారం అందుకున్న ఆళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి ఛాతిపై కత్తిపోటు గాయం ఉందని, ప్రాథమికంగా ఇది హత్యగానే అనుమానిస్తున్నామని ఆయన తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని, పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన తర్వాత అసలు మరణానికి గల కారణాలు వెల్లడవుతాయని ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఓటర్లకు నోటీసులు ఇవ్వని బీఎల్ఓలు...

**- మణుగూరులో సర్ ప్రక్రియ అస్తవ్యస్తం... - తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న బీఎల్ఓలు..**

**- సర్ నోటీసుల పంపిణీలో అలసత్వంతో ఆందోళనలో ఓటర్లు...**

**- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్...**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/మణుగూరు. సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియలో భాగంగా మణుగూరు మండల పరిధిలో కొంతమంది ఓటర్లకు నోటీసులు జారీ అయ్యాయి. అయితే సంబంధిత బీఎల్ఓలు మాత్రం తమకేమీ సంబంధం లేనట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఓటర్లకు అందాల్సిన నోటీసులను సకాలంలో అందజేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, దీంతో ఆయా ఓటర్లు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. బీఎల్ఓల నిర్లక్ష్యం వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, భద్రాచలం ఐటీడీఏ పీఓ వెంటనే స్పందించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీఎల్ఓలపై చర్యలు తీసుకోవాలని, సర్ ప్రక్రియ సజావుగా సాగేలా చూడాలని ఓటర్లు కోరుతున్నారు.

## సొంత ఖర్చులతో పిచ్చి మొక్కల తొలగింపు



ఇల్లందు, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి) : మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు, పేరుకుపోయిన చెత్తను శనివారం మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి తన సొంత ఖర్చులతో జెసిబితో శుభ్రం చేయించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందడుగు వేశారు. వార్డులో పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల స్థానిక ప్రజలు పోర్షన్ సభ్యుడు మడుగు సాంబమూర్తి సేవా గుణాన్ని అభినందించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**- ఐ.ఎన్.టీ.యూ.సీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు**





సత్తుపల్లి సెప్టెంబర్12(ప్రజా జ్యోతి) : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సత్తుపల్లి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు అన్నారు. శనివారం కొత్తగూడెంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన సత్తుపల్లి ఏరియాలో కూడా క్రీడలను నిర్వహించాలని కోరారు. ప్రస్తుతం సత్తుపల్లి ఏరియా నుంచి క్రీడాకారులు కొత్తగూడెం వరకు ప్రయాణించి క్రీడల్లో పాల్గొనాల్సి వస్తుండటంతో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల సత్తుపల్లి ఏరియాలోనే ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించడంతో పాటు, ఏరియా స్థాయిలో ప్రత్యేక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కొత్తగూడెంలో జరుగుతున్న క్రీడల్లో పాల్గొంటున్న సత్తుపల్లి ఏరియా క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి రిలీవింగ్ లెటర్లను వెంటనే మెయిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏరియాలో క్రీడలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని, కొత్తగా ఏర్పడిన ఏరియాకు అనుగుణంగా ప్రత్యేక క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మేనేజర్ తిరుపతి, ఎస్ఓటు జీఎం గోవిందరావు, కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్, సత్తుపల్లి ఏరియా ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీలు సముద్రాల సుధాకర్, గట్టయ్య, స్పోర్ట్స్ కెప్టెన్లు ప్రేమ్ కుమార్, రత్నం, జేవీఆర్ ఫిట్ సెక్రటరీ సీతారామరాజు, ఇక్బాల్, అప్సర్ పాషా, దీపక్, కుమార్, నవీన్, గణేష్, తిరుపతి, శ్రీధర్, యాకూబ్, నజార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కుసుమ్-4 (2×2)మెగావాట్ల

# సౌర విద్యుత్ ప్లాంట్ గ్రిడ్‌కు అనుసంధానం



ఖమ్మం ప్రతినిధి (ప్రజా జ్యోతి : పీఎం కుసుమ్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్‌ను 33/11 కేవీ మిట్టపల్లి సబ్‌స్టేషన్,కల్లూరు మండలంలోని వైరా మండలం జానకీపురం సబ్‌స్టేషన్ పరిధిలో మరొక రెండు మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ (మొత్తం ఫోర్ మెగావాట్) శనివారం గ్రిడ్‌కు విజయవంతంగా అనుసంధానం (సింక్రనైజేషన్) చేశామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసా చారి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా సౌరశక్తిని వినియోగించుకోవడంతో పాటు పర్యావరణహిత విద్యుత్ ఉత్పత్తికి ప్రోత్సాహం లభించనుంది. సౌర విద్యుత్ ఉత్పత్తి ద్వారా సంస్థకు అదనపు విద్యుత్ లభ్యత పెరిగి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కానుంది. రైతులకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనున్నది.ఇప్పటి వరకు పి ఎం కుసుం పథకం కింద ఐదు ప్లాంట్ల ద్వారా 9 మెగా వాట్స్ సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను గ్రిడ్ కు అనుసంధానం చేయడం జరిగింది...జిల్లా వ్యాప్తంగా 55 సౌర విద్యుత్ ప్లాంట్లకు 93.5 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక చేయగా, మిగతా ప్లాంట్స్ పనులు పురోగతిలో ఉన్నవి. ఇవి రెండు లేదా మూడు నెలల్లో అందుబాటులోకి రానున్నాయి. ఇవే కాకుండా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ సబ్‌స్టేషన్ల దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూములు సేకరించి సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటుకు జిల్లా విద్యుత్ శాఖ సన్నాహాలు చేస్తుంది.ఇప్పటికే తిరుమలాయపాలెం, పెద్దగోపతి ,తల్లాడ సబ్ స్టేషన్ లో సంస్థ స్వయంగా ఒక్కో మెగావాట్ విద్యుత్ ప్లాంట్ల పనులు చేపట్టినది.పీఎం కుసుమ్ పథకం ద్వారా పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహిస్తూ, సుస్థిర విద్యుత్ ఉత్పత్తి దిశగా టీజీఎన్‌పీడీసీఎల్ వేగంగా అడుగులు వేస్తుందని పేర్కొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు కోర్టులో లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమం...**

**- రాజీతోనే కేసులన్నీ పరిష్కారం...**

**- సమయం, ఖర్చు ఆదా చేసేదే లోక్ అదాలత్ అని ప్రజలకు జడ్జి పిలుపు...**

**- చెక్ బౌన్స్ నుంచి ఫ్యామిలీ వివాదాల వరకు - లోక్ అదాలత్ లో పరిష్కారం...**

**- మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి...**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి/ మణుగూరు. సెప్టెంబర్ 12, ప్రజాజ్యోతి : ప్రజలు తమ కేసులను సత్వరంగా, సులభంగా, సామరస్యపూర్వ కంగా పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మణుగూరు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇరుప క్షాల అంగీకారంతో కేసులను పరిష్కారం కావడం వల్ల విలువైన సమయంతో పాటు ఖర్చు కూడా ఆదా అవుతుందని తెలిపారు. ముఖ్యంగా చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రకాని గురుకృష్ణ, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పద్మావతి, లోక్ అదాలత్ సభ్యులు సావిత్రి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సైకిళ్ల పంపిణీ చేసిన కమిషనర్ సుజాత





కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 12, (ప్రజా జ్యోతి) : పాల్వంచలోని శ్రీనివాస కాలనీలో గల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్న గిరిజన క్రీడాకారిణులకు వాకర్స్ క్లబ్ సభ్యులు కాల్వ ప్రకాష్, కట్ట వెంకటనారాయణ, సంజీవరావు, రామ్మూర్తి, రెహమాన్ సహకారంతో బహూకరించిన సైకిళ్లను కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత శనివారం క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో కూడా విద్యార్థులు రాణించి మంచి ఉద్యోగాలు సంపాదించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులకు సైకిళ్లు అందజేసిన దాతలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహతో తమ వంతు సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.

అనంతరం వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు కాల్వ ప్రకాష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా క్రీడాకారులు దూర ప్రాంతాల నుంచి గ్రౌండ్‌కు నడిచి వచ్చి అథ్లెటిక్స్ ప్రాక్టీస్ చేస్తున్న విషయాన్ని గమనించి, తమ మిత్రులతో కలిసి వారికి సైకిళ్లు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. క్రీడాకారుల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఇటీవల డాక్టరేట్ పొందిన మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ సంజీవరావును కమిషనర్ సుజాత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు కనగాల అనంతరాములు, చావా రవి, ఆర్ఎంపీ డి.కృష్ణార్జున్ రావు, రాణి, ఎలక రామస్వామి, పీడీ సునీల్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే.మహేందర్, అథ్లెటిక్స్ కోచ్ పి.నాగేందర్ పాల్గొన్నారు.

## పాల్వంచ-కొత్తగూడెం వేదికగా

# జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్

**- టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్,ఎస్పీ నీ ఆహ్వానించిన జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి**



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్ 12,(ప్రజా జ్యోతి) : పాల్వంచ--కొత్తగూడెం వేదికగా ఈ నెల 16 నుండి 22 వరకు జాతీయ స్థాయి టెన్నిస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు జిల్లా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు యుగంధర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్యామల గోపాల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ నల్లా సురేష్ రెడ్డి సహకారంతో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి టెన్నిస్ క్రీడాకారులు పాల్గొనున్నారని తెలిపారు..పోటీ విభాగాలు అండర్--35,అండర్--45,అండర్--65,అండర్--75, టోర్నమెంట్‌లోని వివిధ మ్యాచ్‌లను పాల్వంచ శ్రీనివాస కాలనీ మినీ స్టేడియం, కేటీపీఎస్ కాంప్లెక్స్, నవభారత్ కాలనీ, కొత్తగూడెం ప్రగతి మైదానం, సింగరేణి కాలరీస్ టెన్నిస్ కోర్టుల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ కు జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ లను ముఖ్య అతిథులుగా ఆహ్వానించినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు,సెక్రటరీ జకరయ్య, జాయింట్ సెక్రటరీ అన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రంలో "పోషణ మాసం

కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి )
ఐ.సి.డి.ఎస్, కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మార్కండేయ నగర్ అంగన్వాడీ కేంద్రంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, కార్పొరేటర్ తెల్ల లక్ష్మీ రమేష్, సిడిపిఓ కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని, కుటుంబ సభ్యులు వారు మంచి ఆహారం తీసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. తద్వారా తల్లి బిడ్డలు పోషకాహార లోపం లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.మహిళల్లో ఐరన్ లోపం అధికమించేందుకు మునగ, బచ్చలి, ఆకుకూరలు, పల్లీలు బెల్లం



వంటివి తీసుకోవాలని తెలిపారు. సీజన్లో లభించే పండ్లు, తాజా కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వారి బరువు, ఎత్తు పరీక్షించుకోవాలని తెలిపారు. బరువు తక్కువగా ఉండే పిల్లల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక బాలామృతం పంపిణీ చేస్తారని తెలిపారు.నెలలు నిండిన గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిడిపిఓ కవిత వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువగా మేలు జరిగే ఆహారాలను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటలక్ష్మి , అంగన్వాడి టీచర్ శ్రీలత, రమణ, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం..

కొడిమ్యాల,సెప్టెంబర్ 12,(ప్రజాజ్యోతి):
గ్రామాభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ కొడిమ్యాల గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో, వీబీ–జీరాంజీ నిధులతో 13వ వార్డులో రూ.8 లక్షలతో సైడ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి, 11వ వార్డులో రూ.3 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన





హామీలను దశలవారీగా నెరవేరుస్తూ గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు సభ్యులు రాపర్తి నర్సింగరావు, బోగ గౌతమి రవి, నార్ల శ్రీజ సాయి, మహేందర్, నాయకులు వినోద్‌రెడ్డి, నాగార్జున, యాది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య ?

ఎండపల్లి, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి
అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఎండపల్లి మండలం గుల్లకోట లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన, సింహాచలం జగన్ (48) ఇంటి, వ్యక్తిగత అవసరాల కోసం పలువురి వద్ద అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక తీవ్ర మనస్తాపానికి గురై గురువారం ఇంట్లో స్లాబ్ పిల్లర్‌కు నైలాన్ తాడుతో ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య పల్లవి ఇచ్చిన ఫిర్యాదు





మేరకు వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని ఎస్సై పి.ఉదయ్‌కుమార్ తెలిపారు.

## పోషణ మాసాల ఉత్సవాలు ...

రాయికల్, సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)
పోషణ మాసోత్సవాలను పురస్కరించుకుని సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం రోజున రాయికల్ పట్టణంలోని మూడవ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన పోషక ఆహారాల గురించి, చిన్న పిల్లలు తీసుకోవలసిన సమతుల్య ఆహారం మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన, అక్షరాభ్యాసాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు



కౌన్సిలర్ తోపారపు ప్రశాంతి, అంగన్వాడి టీచర్ బొంగోని సింధూరి, సుమలత, పుష్పలత, గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## మరణంలోనూ మానవత్వం,

ఎండపల్లి, సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి,
ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన ఎండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గుల్లకోట గ్రామ మాజీ సర్పంచ్ సింహాచలం జగన్ మరణంలోనూ మానవత్వాన్ని చాటుకున్నారు. తాను మరణించినా.తన నేత్రాలతో మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నేత్రదానం చేశారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో జగన్ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. ఫోరెన్సిక్ వైద్యుడు శ్రీనివాస్, టెక్నీషియన్ బాలరాజు ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి ఆసుపత్రికి తరలించారు. జీవించి ఉన్న సమయంలో పలువురికి ఉపయోగపడిన జగన్.. మరణానంతరం కూడా తన నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి చూపునివ్వనున్నారు. దీంతో జీవించి ఉన్నప్పుడే



కాకుండా మరణించిన తర్వాత కూడా ఇతరులకు ఉపయోగపడే వ్యక్తిగా సింహాచలం జగన్ నిలిచారని పలువురు పేర్కొన్నారు.

## ఖేలో ఇండియాలో పతకాలు సాధించాలి.

- తెలంగాణను నంబర్ వన్ గా నిలవాలి
- "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి
- ముగిసిన రాష్ట్రస్థాయి యోగా పోటీలు

కరీంనగర్ టౌన్ , సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి )
వచ్చే డిసెంబర్లో తెలంగాణలో జరిగే ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో యోగా క్రీడాకారులు ఎక్కువ పథకాలు సాధించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్లో జరిగిన 17వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ జూనియర్ బాలబాలికల యోగా పోటీల ముగింపు కార్యక్రమానికి నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. స్వతహాగా క్రీడాకారుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తోందని దానిలో భాగంగా ప్రతిష్టాత్మక కేసులో ఇండియా పోటీలకు మన రాష్ట్రం ఆతిథ్యమిస్తుంది అన్నారు. యోగాతో పాటు మిగతా క్రీడలో రాణించి తెలంగాణను నంబర్ వన్ గా నిలపాలన్నారు. యోగా నేడు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు పరిచయం అయిందని రానున్న ప్రపంచ స్థాయి యోగా పోటీల్లో భారతదేశానికి తిరుగు లేదన్నారు. విద్యార్థి దశ నుంచి తమకు అభిరుచి ఉన్న క్రీడల్లో ప్రణాళిక బద్ధంగా నిత్య సాధన చేస్తేనే ఉన్నత స్థాయికి ఎదుగుతార న్నారు. కేవలం పాఠ్యాంశాల కే పరిమితం కాకుండా క్రీడల్లో భాగస్వాములు అయితే రిజర్వేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రత్యేకించి సీబీఎస్ఈ లో అదనపు సబ్జెక్టుగా యోగాను ఎంపిక చేసుకునే అవకాశము ఉందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని తమ సాధించిన ప్రతిభను విశ్లేషించుకుని క్రీడాకారులు ముందుకెళ్లాలన్నారు. చదువులతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు అల్ ఫోర్స్ ఆతిథ్యం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.

తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ యోగాకు చిరునామాగా కరీంనగర్ నిలవడం ఆనందంగా ఉందన్నారు. గతంతో పోలిస్తే నేడు క్రీడల్లో సదుపాయాలు మెరుగయ్యాయని, ప్రతిభ ఉన్న ఆటగాడికి ప్రోత్సహించేందుకు ఎంతో మంది దాతలు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. వివిధ జిల్లాలోని విచ్చేసిన క్రీడాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు అల్ఫోర్స్ వేదికగా నిలవడం, అందుకు అనుగుణంగా చక్కటి భోజన వసతి సౌకర్యం కల్పించడం అభినందనీయమన్నారు. ఇక్కడ క్రీడాకారులు సాధించిన స్ఫూర్తితో జాతీయస్థాయి యోగాలో రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు సాధించి పెట్టాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఘనంగా రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించిన కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ ను ఆయన అభినందించారు. గతంతో పోలిస్తే యోగాలో క్రీడాకారుల్లో నైపుణ్యం గణనీయంగా అభివృద్ధి చెందిందని అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యమే లక్ష్యంగా క్రీడాకారులు సాధన చేయాలన్నారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ గత రెండు రోజులుగా రాష్ట్రం నలుమూలల నుండి విచ్చేసిన వెయ్యి మంది క్రీడాకారులతో చక్కటి యోగా పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. వరుసగా 17వ సారి కరీంనగర్ ఛాంపియన్గా నిలవడం ఇక్కడి క్రీడా ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా శిక్షణ పొందాలని అన్నారు

కరీంనగర్ జిల్లా క్రీడాకారులు అద్వితీయ ప్రతిభ కనబరిచి వరుసగా 17వ సారి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించడం విశేషం. సెకండ్ ఓవరాల్ చంపియన్షిప్ గా రంగారెడ్డి మేడ్చల్ జిల్లాలో సంయుక్తంగా సాధించగా, మూడో స్థానంలో నిజామాబాద్ జిల్లా నిలిచింది. అనంతరం విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అతిథులు ట్రోఫీలతో పాటు వ్యక్తిగత మెడల్స్ సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జాతీయస్థాయి పోటీలో పతకం సాధించిన దీపక్, ఫెడరేషన్ బాధ్యుడైన మనోజ్ కుమార్ ను అతిథులు ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి జి. జనార్దన్ రెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు టి. రమేష్ రెడ్డి, కన్న కృష్ణ, రాష్ట్ర యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బి కమలాకర్, జిల్లా యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ, మనోజ్, స్వరూపాచారీ, గంగాధర్, కిష్టయ్య, మల్లేశ్వరీ, ఆనంద్ కిషోర్ & వీణావాణి, పాల్గొన్నారు.






## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులే మేలు

### మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,సెప్టెంబర్,12:ప్రజాజ్యోతి.
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, వేములవాడ పట్టణ ప్రజలకు మున్సిపల్ పాలకవర్గం తరఫున, గౌరవ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి తరఫున వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని ఆయన కోరారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమై పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. అందువల్ల కాలుష్య రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ మట్టి గణపతులకే ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత



ఈ సంవత్సరం తొలిసారిగా మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించనున్నట్లు చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, కౌన్సిలర్లు తూమ్ మధు, కొండ రాజశేఖర్, తోట రాజు, కొక్కుల బాలకృష్ణ, మైలారం శ్రీనివాస్, ఎలా శ్రీనివాస్, కో–ఆప్షన్ సభ్యులు కట్కూరి శ్రీనివాస్, ఫీర్ మహమ్మద్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇల్లు లేని పేదోడికి అండగా ముక్తి ఆశ్రమం..

### కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్ నిర్మించిన ముక్తి ఆశ్రమ్‌లోనే..

ముత్తారం,సెప్టెంబర్,12 (ప్రజా జ్యోతి)
అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది.అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి.మంథని నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు పేదకుటుంబ సభ్యులు చనిపోతే అద్దె ఇంట్లో ఉంచలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు.ఈ మేరకు ముత్తారం మండల కేంద్రానికి చెందిన పట్టణానికి బొల్లం మల్లయ్య గోదావరిఖనిలో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు.ఈ క్రమంలో మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు.దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. శనివారం మల్లయ్య కుటుంబసభ్యులను మాజీ వైస్ ఎంపీపీ, ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని,పేదోడి



మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ పుట్ట మదన్న నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు రవీందర్ రావు తెలిపారు.అనంతరం బొల్లం మల్లయ్య కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాలాంటి పేద కుటుంబాలకు ముక్తి ఆశ్రమ ఏర్పాటుచేసిన పుట్ట మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ముత్తారం మండల బీసీసీల్ అధ్యక్షులు చల్ల సమ్మయ్య,ముత్తారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రాగుల రవీందర్,సీనియర్ నాయకులు రాగుల రాజేశం పలువు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పర్యావరణ పరిరక్షణ.. గాదె గుణసాగర్

వీణవంక, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)
వినాయక చవితి సందర్భంగా పీవోపీ విగ్రహాలకు, రసాయన రంగులకు దూరంగా ఉండి మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ కోరారు. భక్తితో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు.పీవోపీ విగ్రహాలు, రసాయన రంగుల వల్ల నీటి వనరులు కలుషితమై జలచరాలకు, పర్యావరణానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించడం ద్వారా ప్రకృతికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.వినాయక మండపాల నిర్వాహకులు, యువత, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ప్లాస్టిక్, థర్మాకోల్, ఇతర వ్యర్థాలను నీటిలో వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. “మట్టితో వినాయకుడిని ప్రతిష్ఠిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం” అనే సందేశంతో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలని గాదె గుణసాగర్ పిలుపునిచ్చారు



## విద్యుత్ కోతలు, లోఓల్టేజీతో రైతుల అవస్థలు

### సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న వేళ విద్యుత్ సమస్య మరింత ఇబ్బంది

ముస్తాబాద్, సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి ):
సకాలంలో వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్న సమయంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని బదనకల్ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించిన గుడ్ మార్నింగ్ బదనకల్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చిగురు నరేష్, వార్డు సభ్యుడు వెంకట్‌రెడ్డి రైతులతో కలిసి విద్యుత్, యూరియా సమస్యలపై చర్చించారు. రైతులకు వ్యవసాయానికి అవసరమైన సమయంలో విద్యుత్ సరఫరా కావడం లేదని, మూడు దశల విద్యుత్ ఇస్తామని చెప్పినప్పటికీ తరచూ రెండు, మూడు గంటల పాటు కోతలు విధిస్తున్నారని రైతులు తెలిపారు. దీనికితోడు లోఓల్టేజీ సమస్య తీవ్రంగా ఉండటంతో వ్యవసాయ మోటార్లు తరచూ కాలిపోతున్నాయని,

## వినాయక నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ,సెప్టెంబర్,12:ప్రజాజ్యోతి.
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రానున్న వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు



ముమ్మరం చేశారు. నిమజ్జన సమయంలో వినాయక విగ్రహాలు చెరువులో పూర్తిగా నిమజ్జనం అయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా చెరువులో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తాచెదారం, వ్యర్థాలను క్రేన్ సహాయంతో తొలగించే పనులను మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పరిశీలించారు. నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చెరువును శుభ్రం చేసి, భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని చైర్మన్ తెలిపారు.

## మిడ్ మానేరు నుండి సాగునీరు విడుదల చేయాలి సిద్ధం వేణు

ఇల్లంతకుంటసెప్టెంబర్12(ప్రజా జ్యోతి)
సాగునీటి కోసం రైతులు నెల రోజులుగా ఆందోళనలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం, నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు ఆరోపించారు. శనివారం రోజు ఇల్లంతకుంట మండలం పొత్తూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో సిద్ధం వేణు మాట్లాడుతూ.. కందికట్కూరు, వంతడుపుల, వల్లంపట్ల, కృష్ణారావు పల్లె, రంగంపేట, గాలిపెల్లి, తాళ్లపెల్లి, పొత్తూరు తదితర గ్రామాల రైతులు సాగునీటి కోసం రోజూ ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంటలు సాగునీరు అందక ఎండిపోతుండటంతో రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యమానేరు ప్రాజెక్టులో నీటి నిల్వ ఉన్నప్పటికీ అనంతగిరి రిజర్వాయర్‌కు నీటిని ఎందుకు పంపింగ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఎల్నినో ప్రభావాన్ని సాకుగా చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల నోట్లో మట్టి కొడుతోందని అన్నారు.ఒకవైపు సాగునీరు అందక పంటలు ఎండిపోతుండగా, మరోవైపు వ్యవసాయానికి కనీసం ఎనిమిది గంటలు కూడా సక్రమంగా విద్యుత్ సరఫరా కావడం లేదని ఆరోపించారు. సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. యూరియా కొరత, కరెంటు కోతలు, సాగునీటి సమస్యలతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందన్నారు మధ్యమానేరు ప్రాజెక్టు నుంచి సోమవారంలోగా కుడికాల్వకు నీటిని విడుదల చేయకుంటే మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సారథ్యంలో మంగళవారం వేలాది మంది రైతులతో కలిసి చలో మధ్యమానేరు కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే కుడికాల్వ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసేందుకు రైతులతో కలిసి ముందుకు సాగుతామని అన్నారు. కుడికాల్వకు నీరు అందక సుమారు 8 వేల ఎకరాల పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతుల



సమస్యలను పట్టించుకోవడం లేదని, రైతులు సాగునీటి కోసం రోజుకో గ్రామంలో ధర్నాలు చేస్తున్నా ఎమ్మెల్యేకు ఎందుకు కనికరం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే మధ్యమానేరు కుడికాల్వకు, ఎంఎంఆర్ కిందిభాగానికి నీటిని విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. రైతుల ఉసురు పోసుకుంటే ప్రభుత్వ పతనం ఖాయమని,రైతులను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మండుటెండల్లోనూ చెరువులు మత్తడులు దుంకేలా సాగునీరు అందించిన చరిత్ర ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని,రైతుభీమా ప్రీమియం చెల్లింపులపైనా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పట్నం అశ్విని శ్రీనివాస్, ఉపసర్పంచ్ బండారి నరేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కదురు శేఖర్, నాయకులు ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, రొండ్ల కరుణాకర్ రెడ్డి, పట్నం మహేందర్, గుంటి మధు, ఆకుల మహేందర్, ఆకుల అనిల్ కుమార్, తోడేటి సతీష్, దయ్యాల చంద్రమౌళి, గుంటి మల్లేశం, ఒట్టే మల్లేశం, బండారి మహేష్, గుంటి నాగరాజు, కోల నాగరాజు, ఒట్టే శ్రీనివాస్, ఒట్టే అనిల్, కొలుపుల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.